సంపుటి 7 సంచిక 6 సెప్టెంబర్ - అక్టోబర్ 2019

# పల్లెసృజన

www.pallesrujana.org


గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

honeybee.org
Vol-7 Issue-6





# నిశితంగా చూసే కళ్ళు, నాణ్యత వినే చెవులు




ఒకసారి వాషింగ్‌టన్ డి.సి. మెట్రో స్టేషన్‌లో చాలా రద్దీగా వున్న సమయంలో ఒకతను తన వయొలిన్‌ను వాయిస్తూ కూర్చున్నాడు. అది జనవరి మాసం, చాలా చలిగా వున్న ఉదయం పూట. అతను 6వ బ్యాచ్ రాగాలని దాదాపు 45 నిమిషాలు వాయించాడు. అతను ప్రారంభించిన మూడు నిమిషాల తర్వాత ఒక మధ్య వయస్కురాలు ఇక్కడెవరో సంగీతం వాయిస్తున్నారని గమనించి, ఒక్క క్షణమాగి ఆలస్యం అవుతోందని గబగబా వెళ్ళిపోయింది. ఇంకొక నిమిషం తర్వాత ఒక మహిళ అతని ముందు ఒక డాలర్ నాణెం వేసి గబగబా వెళ్ళిపోయింది. కొన్ని నిమిషాల తర్వాత ఒక వ్యక్తి పక్కనున్న గోడను ఆనుకుని అతని సంగీతాన్ని కొంతసేపు విని గబుక్కున చేతి గడియారం చూసుకున ఆలస్యం అయిందని త్వరగా వెళ్ళిపోయాడు. కొంచెం శ్రద్ధ కనబర్చిన వాళ్ళలో మూడేళ్ళ పిల్లవాడొకడున్నాడు. వాళ్ళ అమ్మ అతని చెయ్యి పట్టుకుని లాక్కుపోతున్నా, అతను వెనక్కి తిరిగి వయోలిన్ వాయిస్తున్నా ఇతన్ని చూస్తూ వెళ్ళిపోయాడు. అతనికి కొంచెంసేపు వినాలి అన్నట్లుంది. కానీ, ఆ తల్లి ఆ పిల్లవాన్ని బలవంతంగా లాక్కుంటూ వెళ్ళిపోయింది. ఇదే తంతు చాలామంది పిల్లల్లో జరుగుతుంటుంది. వాళ్ళు వింటారు, చూస్తామంటారు. తల్లిదండ్రులేమో వాళ్ళని లాక్కుని వెళ్ళిపోతో వుంటారు. ఆయన వయోలిన్ వాయించిన 45 నిమిషాల్లో కేవలం ఆరుగురు మాత్రం కొంతసేపు ఆగి విన్నారు. మరో 20 మంది అతను వాయించటం ఆపేసినా అంతా నిశ్శబ్దంగా వున్నా, ఎవ్వరూ పట్టించుకోలేదు. ఎవ్వరూ గుర్తించలేదాయన్ని. ఇంతకీ ఎవరాయన? అక్కడెందుకున్నాడు?

ఎవ్వరికీ తెలియదు. ఆయన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంగీత విద్వాంసుడు 'జాషువా బెల్' ఆయన కోట్ల రూపాయల ఖరీదు చేసే తన వయోలిన్‌పై ప్రపంచంలోనే ఉత్తమమైన సంగీతాన్ని వాయించాడు. రెండు రోజుల క్రితం ఆయన బోస్టన్ నగరంలో సంగీత కచేరీ చేస్తే సీటుకి 45 వేల రూపాయలు టిక్కెట్లు కొని మరీ చూస్తారు. టిక్కెట్లు దొరకని వారు ఇంకా ఎంతోమంది ఉన్నారట! ఇది నిజమైన సంఘటన. ప్రజల అవగాహన, ఆలోచనలు, వారి ప్రాధాన్యతలు తెలుసుకొనటానికి వాషింగ్‌టన్ పోస్ట్ పత్రిక వారు ఎవరికీ తెలియకుండా జాషువా బెల్ కచేరీ అక్కడ ఏర్పాటు చేశారు.

దీనినుంచి మనకు తెలిసిందేమిటంటే ఒక సాధారణ ప్రదేశంలో అసాధారణ ప్రక్రియలోని ఆనందాన్ని మనం ఆస్వాదించ గలమా? దాన్ని ఆస్వాదించాలంటే మనం ఏం చేయాలి? మనం ఊహించని సందర్భాలలో ప్రతిభ మనకి ఎదురైనా మనం దాన్ని గుర్తించ గలమా? మనం ఏం చేస్తే నిశితంగా చూసే కళ్ళు, నాణ్యతని వినగలిగే చెవులని అభివృద్ధి చేసుకోగలం?

–హానీబీ 20(1)–2009.

Vol-7, Issue - 6 September - October 2019

## విషయ సూచిక

# పల్లెసృజన

సంపుటి-7 సంచిక -6 సెప్టెంబర్ - అక్టోబర్ 2019

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్– 500 094.
ఫోన్ : 040–27111959, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit at :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం,**

సంపాదకులు :
**జమ్ములమడక శశిమోహన్,**

ఉప సంపాదకులు :
**పల్లె వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త,**
**పి. చంద్రకాంత్ శర్మ,**
**జాగర్లమూడి దుర్గాప్రసాద్,**
**జమ్ములమడక శ్రీకర్,**

కార్టూన్స్ : **వెంకట్**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్,** హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail :
narendragrafixhyd@gmail.com

**Rs. 1,000/-
for 5 years Subscription**











3 అడవి పందులను తోలేందుకు సైరన్
6 దేవుని రథానికి బ్రేకులు ఏర్పాటు చేసిన ఇన్నోవేటర్ ఖాదర్ మస్తాన్
12 గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు
18 9వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో బహుమతి పొందిన ఇన్నోవేషన్లు
22 వంట పాత్రలతో పరికరం
27 ఇతర రాష్ట్రాల పల్లె కబుర్లు
29 జ్ఞానయజ్ఞం
30 ఔషధ గుణాలున్న 'ఇంగువ, సోయాబీన్'
32 స్పందన

కవర్ లోపలి పేజీల్లో ... **తెలియనిదాని గురించిన భయం** హనీబీ కథ, అమ్మకానికి సిద్ధంగా వున్న 'గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్స్'

మధ్య పేజీలో : **'తెలంగాణ ఇన్నోవేషన్ల ఉత్సవం'లో పల్లెసృజన వెలుగులు**

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix,** 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. –500094. Telangana State, Editor : **J. Sesimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Num Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# ఇన్నోవేషన్ల విస్తరణకు ప్రత్యామ్నాయాలు

'పల్లెసృజన' వాలంటీర్ల శ్రమ మూడు ప్రధాన అంశాలుగా వుంటుంది. మొదటిది 'స్కౌటింగ్' – ఇన్నోవేటర్లను, వారి ఇన్నోవేషన్లను వెతకడం. 'ఇన్నోవేషన్ల విస్తరణ' రెండవ అంశం. ఇక మూడవది పల్లెజ్ఞానం– వారి అవసరాలను తీర్చడానికి చేసిన ఇన్నోవేషన్ల గురించి పరిపరి విధాలుగా అందరికీ తెలియజేయడం. గత 14 సంవత్సరాల పల్లెసృజన ప్రయాణంలో ఈ మూడు ప్రధాన అంశాలపై వాలంటీర్లు ఎంతో శ్రమించారు.

ఇన్నోవేషన్లను వెతకడంలోని లోతు పాతుల గురించి పల్లెసృజన మే–జూన్ 2019 సంచిక సంపాదకీయంలో వివరంగా చర్చించాము. ఈ సంచికలో రెండవ ప్రధాన అంశం 'విస్తరణ' గురించి మాట్లాడుకుందాం.

'విస్తరణ' అంటే ఇన్నోవేషన్లను ప్రజలకు చేర్చడం. ప్రజలు వాటిని ఉపయోగిస్తే వారి కష్టాలు తగ్గి లాభాల బాట పట్టాలి అప్పుడుగాని ఇన్నోవేటర్ కల పూర్తిగా నిజమవదు. ఇన్నోవేషన్ల విస్తరణకై పల్లెసృజన రకరకాల విధానాలు అమలు పరుస్తుంది. ముఖ్యంగా పల్లె జ్ఞానాన్ని పల్లెనుంచి పల్లెకు, రైతునుంచి రైతుకు పంచడం. వెతికి తీసిన ప్రతి ఇన్నోవేషన్ ప్రజలకు చేరాలన్న తపనతో 'పల్లెసృజన' పత్రికలో వివరంగా ప్రచురిస్తాము. ఇన్నోవేషన్ విశేషాలు దాని వలన ప్రజలకు కలిగే లభాలు, సంప్రదించ వలసిన చిరునామా.... ఇవన్నీ పల్లెసృజన పత్రికలో ప్రచురించడం జరుగుతోంది.

ఇది కాక, ఇన్నోవేషన్ల ప్రదర్శన అనేక స్థాయిల్లో జరుపబడుతుంది. రైతులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సమాజ సేవకులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు ఈ ఇన్నోవేషన్ల ప్రదర్శనలను చూస్తారు. ఇన్నోవేటర్లతో చర్చలు జరుపుతారు వారిని గౌరవిస్తారు ఇవన్నీ విస్తరణలోని అంశాలే.

పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తరణ ప్రతిరోజూ ఉంటుంది. 30కి పైగా ఇన్నోవేషన్ల గురించి వాలంటీర్లు వచ్చిన వారికి వివరంగా చెపుతారు. వాటి పని విధానాన్ని నడిపించి చూపుతారు. అక్కడ లేని ఇన్నోవేషన్ల గురించి వీడియోల ద్వారా సందర్శకులకు వివరిస్తారు. వచ్చినవారు చదువుకోవడానికి 69 పల్లెసృజన సంచికలు అందుబాటులో ఉంటాయి. ఈ కార్యాలయం ఇన్నోవేషన్ల విస్తరణకు ఎంతగానో తోడ్పడుతోంది.

విస్తరణకు మరో మాధ్యమం పల్లెసృజన వెబ్‌సైట్ (www.pallesrujana.org) దీని ద్వారా కూడా ఇన్నోవేషన్ల వీడియోలు, వివరాలు, బొమ్మలు, వగైరాలు చూడవచ్చు. తరచుగా కొత్త ఇన్నోవేషన్లను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌కు జోడిస్తుంటారు.

ప్రతి మూడు నెలలకోసారి జరిగే చిన్నశోధయాత్ర ఇన్నోవేషన్ల విస్తరణకు మరొక మార్గం. మూడు రోజుల పాటు జరిగే ఈ యాత్రలో దాదాపు 15–20 గ్రామాల ప్రజలకు ఇన్నోవేషన్ల గురించి వివరంగా చెప్పడం, కరపత్రాలు పంచడం, వీడియోలు చూపెట్టడం లాంటి పద్ధతుల్లో వాళ్ళకి అర్థమయ్యేలా మరియు నమ్మకం కలిగేలా ప్రదర్శించడం, తెలియజేయటం జరుగతుంది. మా అనుభవంలో ఈ పద్ధతి ఇన్నోవేషన్ల విస్తరణకు ఎంతగానో తోడ్పడుతుంది.



విస్తరణ అన్నది గ్రామాలకే పరిమితం కారాదు. అందుకే ప్రభుత్వంతో, కార్పోరేట్లతో అనుసంధానం చేసుకొని విస్తరణ వేగాన్ని, ప్రదర్శనల సంఖ్యను ఇంకా పెంచాలి. దీనికై పల్లెసృజన వాలంటీర్లు ఇన్నోవేషన్లను వెబ్‌సైట్‌లో రిజిష్టరు చేయడానికి కృషి చేస్తున్నారు. త్వరలో దాదాపు పది ఇన్నోవేషన్లు జెమ్‌లో రిజిష్టర్ అవుతాయని పల్లెసృజన ఆశిస్తున్నది. అదేవిధంగా కార్పోరేట్లకు ఇన్నోవేషన్లు అర్థమయ్యేట్టుగా చేస్తే, వారి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లను సమాజానికి ఎక్కువ సంఖ్యలో తక్కువ సమయంలో చేర్చడానికి చాలా అవకాశాలున్నాయని పల్లెసృజన విశ్వాసం.

ఇన్నోవేషన్ల విస్తరణ అంటే మార్కెట్‌నుసృష్టించుకోవాలి. తగిన ఆర్థిక స్థోమతను ఇన్నోవేటర్‌కు కల్పించాలి. ఇన్నోవేషన్లు తయారు చేసి, వినియోగదారులకు సమయానికి, తగిన ధరలో, ఉత్తమ నాణ్యతతో అందజేయాలి. ఇవన్నీ సామరస్యంగా గ్రాస్‌రూట్స్ ఇన్నోవేటర్లకు సాధ్యం కాదు. దీనికి కొన్ని సంవత్సరాలుగా అనేక చర్చలు జరిపి ఒక కొత్త మోడల్ "గ్రాస్ రూట్స్ ఎంటర్‌ప్రెన్యూర్" ను సృష్టించి గత మూడు సంవత్సరాలుగా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాం. "క్రియేటివ్ మైండ్స్" అన్న వ్యాపార భాగాన్ని పల్లెసృజనతో సంధానం చేసి ఈ వినూత్న వ్యాపార పద్ధతిని ఉపయోగించి గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లను తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందజేయ గలుగుతున్నాం. కొన్ని ఇతర రాష్ట్రాలకు కూడా వీటిని అమ్మడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో వీటన్నిటి ఉమ్మడి అమ్మకం రూ. 5 కోట్లు దాటింది. దాదాపు 5 లక్షల తెలుగు కుటుంబాలు ఈ ఇన్నోవేషన్లను లాభసాటిగా ఉపయోగించుకుంటున్నారని మా అంచనా.

ఈ అద్భుతమైన ఇన్నోవేషన్లు, పల్లె జ్ఞానంతో ప్రజల కోసమై తయారు చేయబడిన సమస్యా పరిష్కారాలు ఈ దేశమంతా చేరాలి, మరిన్ని వినూత్న విస్తరణ పద్ధతులను అవలంభించాలి. గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ వార్షిక అమ్మకం రూ. 100 కోట్లు దాటాలి. ఈ 'పల్లెసృజన' కలలు నెరవేరాలంటే పాఠకుల మార్గదర్శకత్వం, సలహాలు, భాగస్వామ్యం నిండుగా కావాలి. మాకిది మెండుగా లభిస్తుందన్న ఆశతో.....

భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

## సామాన్య రైతు అంజయ్య ఇన్నోవేషన్

# అడవి పందులను తోలేందుకు సైరన్



- జమ్మలమడక శశిమోహన్
- పల్లె వీరరాఘవ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని చాలామంది రైతులు ఎన్నో కష్ట నష్టాలకోర్చి పండించిన పంటలను 'అడవి పందుల' నుండి కాపాడుకునేందుకు ఎవరికి తోచిన విధంగా వారు ఉపాయాలు కనుగొని ఏర్పాటు చేసుకుంటున్నా, వాటిని నిరోధించడం మాత్రం ఇంకా కష్టంగానే వుంటోంది. లక్షలాది విలువ చేసే పంట అవి పందుల వల్ల నాశనమైతోతోంది. ఈ సమస్యకు జగిత్యాల జిల్లా, వెల్గటూరు మండలం, కిషన్‌పూర్ గ్రామానికి చెందిన ఇంజపురి అంజయ్య ఒక సాధారణ రైతు ఒక పరిష్కారం కనుగొని తన పంటను అడవి పందుల నుండి కాపాడుకుంటున్నాడు.

అంజయ్యకు చిన్నప్పటినుండి ఎలక్ట్రానిక్స్ పరికరాల పైన మక్కువ ఎక్కువ. ఇంట్లో కానీ, గ్రామంలో కాని ఏదైనా టేప్ రికార్డర్, రేడియో చెడిపోయినపుడు వాటిని రిపేరు చేసే వాళ్ళ వద్ద ఎంతో శ్రద్ధతో కూర్చుని వాళ్లు వాటిని ఎలా రిపేర్ చేస్తున్నారో తెలుసుకోవటం వల్ల తనూ కొంత వరకు ఎలక్ట్రానిక్స్‌లో నైపుణ్యం సంపాదించుకున్నాడు.

అంజయ్య తనకున్న రెండెకరాల పొలంలో మొక్కజొన్న పంట వేసుకున్నాడు. పంట బాగా ఏపుగా పెరిగిన సమయంలో అడవి పందుల వల్ల నష్టం ఎక్కువగా జరుగుతుందని ఆలోచించి వాటి కొరకు రాత్రిళ్ళు కాపలా కాయటం కష్టమని పైగా అవి దాడి చేసే అవకాశం కూడా ఎక్కువగా వుంటుంది కాబట్టి వీటిని ఎలాగైనా పారద్రోలే ఏర్పాటు చేయాలనుకున్నాడు. అంజయ్య చదువుకున్నది 5వ తరగతే అయినా కొంత వరకు ఎలక్ట్రానిక్స్ పనుల్లో శిక్షణ పొందటం జరిగింది. తన ఈ అనుభవంతో ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించాడు.

మామూలుగా అంబులెన్స్ వాహనాలు, పోలీస్ సైరన్‌లు విన్న వెంటనే రోడ్లపైన మనుషులు వెంటనే తిరిగి చూస్తారు కదా అంటే సాధారణంగ చేసే చప్పుడు మనిషిని తనవైపు చూసేలా చేస్తుంది, వాటికి దారి ఇవ్వటం జరుగుతుంది కదా అని ఆలోచించాడు. ఈ శబ్దాలనే పెద్ద సౌండ్ వచ్చేలా పొలంలో ఏర్పాటు చేస్తే అడవి పందుల బెడద తప్పుతుందేమో అని ఆలోచించి తనకున్న పరిజ్ఞానంతో ప్రస్తుతం మార్కెట్‌లో లభించే ఎలక్ట్రానిక్ సైకిల్ హారన్‌ను తీసుకుని, అందులోని సర్క్యూట్‌లో ఈ అంబులెన్స్ మరియు పోలీసు వాహనాల శబ్దాన్ని ఏర్పాటు చేయించాడు. ఆ సర్క్యూట్ ను ఒక యాంప్లిఫ్లేయర్ ద్వారా ఎక్కువ శబ్దం వచ్చేలా చేశాడు. ఆ తర్వాత ఆ పరికరాన్ని తన పొలంలోని మోటారు బావి వద్ద వున్న ఫీజు క్యారియర్ లోనుండి ఒక కరెంటు వైరును, భూమిలో ఒక కడ్డీని పాతి, ఆ కడ్డీకి ఒక వైరును తగిలించి దాని



ద్వారా న్యూట్రల్ ఫేజ్ వైరును కలిపి ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానం చేశాడు. తన పొలంలో రెండు చోట్ల పెద్ద శబ్దం చేసే స్పీకర్‌లను ఏర్పాటు చేసి, ఈ పరికరం నుండి వాటికి వైరు ద్వారా అనుసంధానం చేశాడు.

తాను తయారు చేసిన సర్క్యూట్ ద్వారా వబ్దం పది నిమిషాల సేపు వచ్చి మరో పది నిమిషాలు నిశ్శబ్దంగా వుండేలా చేశాడు. అలా ఏర్పాటు చేయటానికి కారణం శబ్దాలు అదేపనిగా వస్తున్నాయంటే పందులు కూడా ఇదేదో ఈ పొలానికి సంబంధించినది కాదులే అనుకుని పంటను నాశనం చేసే అవకాశం వుందని గ్రహించి, ప్రతి పది నిమిషాలకోసారి పెద్దయెత్తున శబ్దాలు వచ్చేలా చేయటం వల్ల ఆ పరిసర ప్రాంతాలకు అడవి పందులు రావటం మానేశాయి.

తాను ఈ పరికరం తయారు చేయటానికి దాదాపు వెయ్యి రూపాయల దాకా ఖర్చయిందని, తన ఆలోచన పందులపై అద్భుతంగా పని చేయటంతో తన గ్రామంతో పాటు సమీప గ్రామాల రైతులు కూడా ఇప్పటికి దాదాపు పదిమంది ఇతనితో ఈ పరికరం తయారు చేయించుకుని తమ పొలాల్లో అమర్చుకున్నారు. ఆ రైతులకు రూ. 1,500/-ల రూపాయలకు ఆరు మాసాల గ్యారంటీతో అమ్మటం జరిగిందని, ఆ రైతులు కూడా ఎంతో బావుండటమే కాదు, ముఖ్యంగా పందులను తరిమేందుకు కావలి కాయడంలోని కష్టం, పంట నష్టాలతో పోలిస్తే ఇదెంతో సులువైన, నాణ్యమైనదిగా ఉందంటున్నారు రైతులు.

ఈ పరికరం తయారు చేయక ముందు కొన్ని సంవత్సరాల క్రితం అంజయ్య ఒక వ్యక్తి వద్ద సూపర్ వైజర్‌గా పనిచేస్తూ వున్నపుడు ఆ ఇంటిపైనున్న వాటర్ ట్యాంకు నిండిపోయి, నీరు ఎక్కి పారుతూ వుండేది. దీనివల్ల కరెంటు వృధాతో పాటు, నీటిని కూడా వృధా చేయటం ఆ యజమానికి బాధ అనిపించింది. ఎలక్ట్రానిక్స్‌లో ఇతనికి కొంత జ్ఞానం వుందని తెలుసుకున్న యజమాని దీనికేదైనా ఉపాయం ఆలోచించు అని చెప్పాడట. అంజయ్య కూడా అలాగే సార్ అని రెండు మూడు రోజుల్లో బాత్రూమ్‌లోని లెట్రిన్‌లోకి నీటిని పంపే తొట్టెలోలాగా ఒక బాల్‌ను ఏర్పాటు చేసి, ఆ ట్యాంకు నిండిన వెంటనే ఆ బాల్ పైకి లేచి వెనక ఏర్పాటు చేసిన స్విచ్‌ను నొక్కడం ద్వారా ట్యాంకు నిండిన వెంటనే ఇంట్లో అలారం మ్రోగేలా ఏర్పాటు చేశాడు. దానికా యజమాని ఎంతో సంతోషించి అంజయ్యను అభినందించాడు. ఇలా తన ఇన్నోవేషన్‌ల పరంపర ఒకదాని తర్వాత ఒకటి కొనసాగుతునే వుంది. అప్పుడు ఆ వాటర్ ట్యాంక్ అలారం ఏర్పాటును కూడా చాలామంది తమ ట్యాంకులలో ఏర్పాటు చేయించుకున్నారు.

నాడు మొదట వాటర్ ట్యాంకు అలారంతో మొదలు పెట్టిన తన ఇన్నోవేషన్‌తో దినదినాభివృద్ధి చెంది, ఇప్పుడు ఏ సర్క్యూట్ ఏవిధంగా పని చేస్తుంది, ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలా ఉపయోగించుకోవచ్చు అన్న దానిపైన ఎంతో జ్ఞానాన్ని సంపాదించాడు అంజయ్య. అంతే కాక, బావుల్లో ఏర్పాటు చేసిన మోటార్లు ఎప్పుడు అవసరమనుకుంటే అప్పుడే నీరు పారించేలా ఒక రిమోట్ పరికరాన్ని కూడా తయారు చేశాడు అంజయ్య. సోలార్ స్ప్రేయర్‌లు, గడ్డి కోసే యంత్రాలు లాంటి వాటిని ఎన్నింటినో తయారు చేసి, చుట్టుప్రక్కల రైతులకు ఇతోధికంగా ఖర్చును తగ్గించ గలుగుతున్న అంజయ్య కృషి ఆ గ్రామస్తులే కాక, జిల్లా యంత్రాంగం కూడా అభినందించింది.

తను భవిష్యత్తులో ఇంకా ఎలాంటి పరికరాలు చెయ్యాలి అనుకుంటున్నావో చెప్పమన్నపుడు తన ఆలోచనల్ని 'పల్లెసృజన'తో పంచుకున్నాడు అంజయ్య. ప్రస్తుతం రైతాంగం విపరీతంగా పంటలపై పురుగు మందులు ఉపయోగిస్తున్నారు,

మరీ దారుణంగా కూరగాయల పంటలపై పురుగు మందు పిచికారి చేసిన రెండు మూడు రోజుల్లోనే వాటిని మార్కెట్‌కు తరళించడం వల్ల చాలామంది ఈ పురుగు మందు అవశేషాలు వున్న కూరగాయలను భుజించటం వల్ల ఎన్నో రోగాల బారిన పడుతున్నారని, ఈ సమస్యకు ఒక పరిష్కారం తన మదిలో వుందని అన్నాడు. చాలా తక్కువ ఖరీదులో ఒక పరికరాన్ని తయారు చేసి ప్రతి ఒక్కరు దాన్ని ఇంట్లో వుంచుకుని, మార్కెట్ నుండి కూరగాయలు తెచ్చిన వెంటనే అందులో వేసి, పురుగు మందు అవశేషాలు లేకుండా శుభ్రం చేసుకుని, వాటిని ఆసార పదార్థాల్లో ఉపయోగించుకోవటం వల్ల కొంత వరకు రోగాల బారిన పడకుండా చెయ్యొచ్చు అన్నాడు.

అంజయ్య తయారు చేసిన అడవి పందుల నివారణ సైరన్‌ను యావత్ రైతాంగం వినియోగించుకుని తమ పంటలకు కాపాడుకోవాలని కోరుకుంటోంది 'పల్లెసృజన' ఇతని భవిష్యత్‌లో తయారు చేయాలనుకుంటున్న ఇన్నోవేషన్ లను రూపొందించేందుకు తగిన సహాయ సహకారాలు అందించేలా ప్రయత్నిస్తుంది పల్లెసృజన.

ప్రతి గ్రామంలో అంజయ్య లాంటి ఇన్నోవేటర్లు ఉంటారని, వారి క్రియాశీలత చుట్టుప్రక్కల రైతులకు ఎంతగానో ఉపయోగ పడి, వారి కష్టాలను, ఖర్చును తగ్గించి, వారి కుటుంబాల్లో ఆనందాన్ని పెంచుతుందన్న 'పల్లెసృజన' విశ్వాసం 'అంజయ్య' లాంటి ఇన్నోవేటర్లు నిర్ధారిస్తున్నారు. చుట్టు ప్రక్కల వున్న క్రియాశీలతను వెతికి, వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవటానికి ప్రతి రైతు, ప్రతి పాఠకుడు 'పల్లెసృజన' సంస్థగా మారి ముందుకు సాగాలి. స్థానిక జ్ఞానంతో, స్థానిక సమస్యల పరిష్కారాలతో ముందుకు నడిచే ఈ జ్ఞాన యజ్ఞంలో పాల్గొనండి.

**ఇన్నోవేటర్ అంజయ్య ఫోన్ నెంబర్ 9502545571**



# దేవుని రథానికి బ్రేకులు ఏర్పాటు చేసిన ఇన్నోవేటర్ ఖాదర్ మస్తాన్



- జమ్ములమడక శశిమోహన్
- పల్లె వీరరాఘవ రెడ్డి

కేవలం 7వ తరగతి వరకే చదువుకున్న షేక్ ఖాదర్ మస్తాన్ (50 సంవత్సరాలు) మదిలో ఎన్నో సృజనాత్మక ఆలోచనలు. అతని ఆలోచనా సరళిని వింటే చదువుకు జ్ఞానానికి ఎటువంటి సంబంధం లేదని మరోసారి నూపితమైంది. తనకు 5 సంవత్సరాల వయసులోనే తన తండ్రి ...... తమ స్వగ్రామమైన రావినూతల నుండి ఒంగోలుకు బ్రతుకు తెరువు కోసం వలస వచ్చాడు. ఆర్థికంగా ఎటువంటి ఎదుగూ బొదుగు లేని కుటుంబం కావటం వల్ల 7వ తరగతికి మించి చదవలేక పోయాడు ఖాదర్ మస్తాన్. ఒంగోలుకు మకాం మార్చిన తర్వాత ఒంగోలులో సైకిళ్ళ మరమ్మత్తు, రంగులు వేసే పనిని మొదలు పెట్టి జీవనం సాగించాడు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఖాదర్‌ను కూడా తమ దుకాణంలోనే పనిలో పెట్టాడు అతని తండ్రి. ఖాదర్ ఇద్దరు అన్నలతో పాటు తాను కూడా పనిలో తోడు కావటంతో నాడు పంట పొలాలకు పురుగు మందులు పిచికారి చేసే పద్ధతి పెరగటంతో వీరు కూడా స్ప్రేయర్ల తయారీకి పూనుకున్నాడు. ఖాదర్ 14 ఏళ్ళ కుర్రవాడు కావటంతో ఆ స్ప్రేయర్ల తయారీలో వాటి హ్యాండిల్ రాడ్‌ను పట్టుకుని స్ప్రే చేసేందుకు అనువుగా ఒక ప్లాస్టిక్ పిడిని తగిలించే పనిని నేర్పించి ఇతన్ని ఆ పనికి పురమాయించేవారు. అప్పుడు ప్రత్తి పంటలు విపరీతంగా తెల్లదోమకు గురి కావటంతో స్ప్రేయర్ల తయారీకి బాగా గిరాకీ ఏర్పడింది. దాంతో స్ప్రేయర్ల తయారీలో ఇతనికి చిన్న చిన్న పనులు నేర్పించి వాటి అసెంబ్లీలో తగిన తర్ఫీదు ఇచ్చి ఆ పనులను పురమాయించారు. అదే క్రమంలో లేత్ మిషన్ పైన పని చేయటం కూడా నేర్చుకున్నాడు ఖాదర్.

అలా కొంత కాలం గడిచిన తర్వాత సముద్రంలో నడిపేందుకు ఫైబర్ పడవల ఇంజన్‌లను రిపేరు చెయ్యటం నేర్చుకుని అలా కొన్నిరోజులు గడిచాయి. అలా అలా ఊర్లమీద తిరుగుతూ వినియోగ దారుల వద్దకే వెళ్ళి రిపేరు చేసే వాడు ఆ తర్వాత కొన్ని రోజులకు ఒంగోలు లోనే ఒక షెడ్డు ఏర్పాటు చేసుకున్నాడు ఖాదర్. ఇక అక్కడ డీజిల్ బుల్లెట్ ఇంజన్ల రిపేరి చేయటంలో నిపుణుడుగా పేరు గడించారు తండ్రీ కొడుకులు. అప్పటికే ఖాదర్ తండ్రి వయస్సు 80 సంవత్సరాలు దాటడం వల్ల ఆ డీజిల్ బుల్లెట్‌లను స్టార్ట్ చేయటానికి కిల్ కొట్టడం చేత కావటం లేదని అప్పుడు వాటిని బటన్ ఒత్తితే స్టార్ట్ అయ్యేలా చేశాడు. ఇలా తన తండ్రి కొత్త కొత్త ఆలోచనలతో ఖాదర్ కూడా బాగా తర్ఫీదు పొంద గలిగాడు. అలాగే కొత్తరకంగా ఆలోచించడం, నూతన పరిష్కారాలను కనుగొనడం వల్ల ఒంగోలులో వున్న మెకానిక్‌లలో తెలివైన మెకానిక్‌గా పేరు గడించాడు.

అలాంటి సమయంలో తన మిత్రుడైన ఒక రైతు ఇతని వద్దకు వచ్చి పొగాకు పొలంలో అంతర సేద్యాలు చెయ్యాలంటే ఎద్దులు తప్పనిసరిగా కావాల్సి వస్తోంది, వాటిని పోషించే స్థోమత తనకు లేదని, దీనికి పరిష్కారంగా ఒక యంత్రం తయారు చేస్తే బావుంటుంది ఆలోచించమన్నాడు ఆ రైతు. సరే మిత్రునికి సహాయ పడినట్లు వుంటుంది, తనకు కూడా ఒక కొత్త యంత్రం తయారు చేసినట్లు అవుతుందని 'సుంకు' అనే ఒక ఆటో ఇంజన్‌తో ఎలాంటి గేర్లు లేకుండా కేవలం క్లచ్ పట్టుకుంటే పోయేటట్లుగా ఒక పరికరం తయారు చేసి ఇచ్చాడు. అది బాగా పని చేయటంతో చాలామంది రైతులు ఇతని వద్దకు వచ్చి తమకూ అలాంటిది చేసిమ్మని కోరటంతో అందరికీ చేసి ఇచ్చాడు. అప్పట్లోనే దాదాపు వందకు పైగా అంతర సేద్య యంత్రాలను తయారు చేసి ఇచ్చాడు ఖాదర్. ఇక అతని తండ్రి వృద్ధాప్యం వల్ల చనిపోవటంతో వర్క్‌షాప్‌ను చూసుకునే పని, ఆలోచనతో పని చెయ్యటం అంతా ఇతనిపైనే పడింది. అప్పుడు ఇదే అంతర సేద్య యంత్రం క్లచ్‌తో పని చెయ్యటం వల్ల కొన్ని రకాల పొలాల్లో పని చేయలేక పోతోంది, దీనికి గేరు ఏర్పాటు చేస్తే బావుంటుందని ఆలోచించి ఒక గేర్ బాక్స్‌ను తయారు చేశాడు. పొలం యొక్క గట్టిదనాన్ని బట్టి గేర్లను మార్చుకుని నడపటమే. గట్టిగా వుంటే 2వ గేరు, కొద్దిగా మెత్తగా వుంటే 3వ గేరు, పొలం అంచుల్లో తిరిగేటప్పుడు 1వ గేరు ఇలా సులభంగా మార్చుకుని రైతులు ఆనందంగా పని చేసుకుంటున్నారు అంటాడు ఖాదర్.

అలా రైతులకు కూడా తన సేవలు అందటంతో తెలివైన మెకానిక్‌గా పేరు గాంచటంతో ఒంగోలు లోని సాయిబాబా దేవాలయ ధర్మకర్తలు ఇతన్ని సంప్రదించి, దేవుని





రథం వెళ్ళేటపుడు ఆ రథం మలుపులు తిరగటానికి, ఆపటానికి ఇంత వరకు చెక్కతో చేసిన 'తెడ్లు' ద్వారా పని చేసుకుంటున్నాము, నాలుగు చక్రాలకు మనుషులు తెడ్లు వేయటం వల్ల వారిమధ్య సమన్వయం కుదరనప్పుడు ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అదీ కాక పూర్వం మట్టి గ్రామాల్లో మట్టి రోడ్లే కాబట్టి అంతగా ప్రమాదాలు జరిగేవి కాదు. ఇప్పుడు అంతా సిమెంటు రోడ్లు కావటం వల్ల, వేగాన్ని నియంత్రించటం కొద్దిగా కష్టమవటంతో ప్రమాదాలు ఎక్కువగానే జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు ఏదైనా మార్గం ఆలోచించి రథానికి బ్రేకులు ఏర్పాటు చేసిస్తే బావుంటుంది అని కోరటం జరిగింది.

సరే చేస్తాను అని కేవలం ఒకవారం రోజుల్లో ఆ రథానికి బ్రేకులను ఏర్పాటు చేశాడు. ఇప్పటికి మూడు సంవత్సరాలకు పైగానే అయింది బ్రేకులు బిగించి, ఇప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగటం లేదు, కేవలం ఒక వ్యక్తి అవసరమనుకున్నపుడు వెంటనే బ్రేకులు వెయ్యొచ్చు అంటున్నాడు ఖాదర్ మస్తాన్.

ఇంకా తన మదిలో ఎన్నో ఆలోచనలు వున్నాయని, రెండు మూడుఅంతస్తుల భవనాలకు తక్కువ ఖరీదులో లిఫ్ట్ ఏర్పాటు చేసే ఆలోచన వుందని, ఎవరైనా సహకరిస్తే చాలా తక్కువ ఖర్చులో లిఫ్ట్ తయారు చేసి ఇస్తానని అంటున్నాడు. ఖాదర్ మస్తాన్ ఆలోచనలు రూపు దిద్దుకునేందుకు 'పల్లెసృజన' తప్పకుండా సహకరిస్తుందని బ్రిగేడియర్ గణేశం గారు ప్రోత్సహించటంతో ఖాదర్ మస్తాన్ ఎంతో సంతోష పడ్డాడు.

**ఇన్నోవేటర్ ఖాదర్ మస్తాన్ ఫోన్ నెం. 8886441886**

# 'పల్లెసృజన' 32వ "చిన్నశోధయాత్ర" యాత్రీకుల అనుభవాలు



- జమ్మలమడక శశిమోహన్

**2019 సెప్టెంబర్ 20 నుండి 22 వ తేది వరకు 'పల్లెసృజన' నిర్వహించిన 32వ చిన్నశోధయాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 'ఎల్లందు – గుండాల' గ్రామాల మధ్య జరిగింది. ఈ యాత్రలో పాల్గొన్న కొందరు యాత్రీకుల అభిప్రాయాలు, వారి అనుభవాలు ఈ క్రింద పొందు పరుస్తున్నాము.**

**అబ్దుల్ షహీద్ షేక్ (తెలుగును ఇంగ్లీషులో వ్రాసిన వ్యక్తి):**

నా భావాలను ఇంగ్లీషులోకంటే తెలుగులోనే బాగా చెప్పగలను. నేను ఈ యాత్రలో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఎంతోమంది తెలియని వాళ్ళను కలిసి మంచి మిత్రులుగా చేసుకునే అవకాశం కలిగింది. ఈ మూడు రోజుల యాత్రలో మేము సందర్శించిన ప్రతి గ్రామంలో కూడా గ్రామస్తులు ఎంతో ఆప్యాయతతో మా బాగోగులు చూసుకున్నారు. కుటుంబ సభ్యులతో ఉన్నట్లే అనిపించింది. ఈ యాత్రలో బ్రిగేడియర్ గణేశం గారు మరియు అంజిరెడ్డి గారు ఇచ్చిన విలువైన సలహాలు నా జీవితానికి ఎంతో పనికి వస్తాయి. తోటి యాత్రీకుల గురించి చెప్పేటపుడు ఒక సంఘటన గుర్తు చేయాలి. నేను త్రాగటానికి నీళ్ళు తీసుకు రావటానికి వెళ్ళాను. తిరిగి వచ్చేసరికి ఉదయం అల్పాహారం అయిపోయి నాకు కేవలం ఒక ఇడ్లీ మిగిలింది. అది గమనించిన యాత్రీకులు వారు తినేదాంట్లో నుంచి నాకు కొంచెం భాగమిచ్చారు. ఇలా అందరికన్నా ఎక్కువ తిన్నా, ఉన్నది నలుగురితో పంచుకోవటం అన్నది చాలా ఆనందాన్ని ఇచ్చింది. జీవితంలో విలువైన పాఠం నేర్పింది. 60 కిలోమీటర్లు నడిచినా ఎక్కడా, ఎవరికీ అలసట అనిపించలేదు. ఉత్సాహంగా, చురుగ్గా సాగిపోయిందీ యాత్ర.

ఈ యాత్రలో నాకనిపించింది రైతులకి పంటలు పండించడంలో నీటియెద్దడి అధికంగానే వుంది అని. అదేవిధంగా వాళ్ళ ఆరోగ్య విషయంలో కూడా స్థానికంగా వుండే ఆర్.ఎం.పి. డాక్టర్ల మీదే ఆధార పడతున్నారు కానీ, మేలైన ఆరోగ్య వసతులు దొరకడం కష్టమవుతోంది అనిపించింది. ప్రభుత్వం ఈ విషయంలో దృష్టి పెడుతుందని ఆశిస్తున్నాను.

అందమైన పొలాలను చూస్తూ, మంచి మనుష్యుల మధ్య గడిపిన ఈ యాత్రలో అందరి యాత్రీకులతో పాటు ముఖ్యంగా ఆకలి అయినప్పుడల్లా చక్కని రుచికరమైన టిఫిన్లు, భోజనాలు అందించిన రాజు గారికి ధన్యవాదాలు చెపుతున్నాను. మొత్తానికి ఈ యాత్ర జీవితాంతం గుర్తుంచుకోదగ్గ అనుభవాలను మిగిలించిందని చెప్పుకోవచ్చు. ఈ అవకాశం ఇచ్చిన పల్లెసృజన వారికి నా ధన్యవాదాలు.



**నిర్మల్ రెడ్డి:**

నాకు ఈ 32వ శోధయాత్ర గురించి తెలియగానే గూగుల్ మ్యాప్‌లో యాత్ర మార్గాన్ని చూసుకొని మార్గంలో మారుమూల గిరిజన గ్రామాలు కూడా ఉండటంతో వెంటనే వెళ్ళాలని నిశ్చయించుకున్నాను. ఇది నాకు 3వ శోధయాత్ర. ఇంతకు ముందు మహబూబ్‌నగర్– అచ్చంపేట, నిజామాబాద్ లోని బాన్స్‌వాడ ప్రాంతంలో జరిగిన శోధయాత్రలలో పాల్గొన్నాను. అదీగాక ఇప్పుడు జరుగుతున్న శోధయాత్ర నేను పని చేస్తున్న గుంటూరుకి కేవలం నాలుగు గంటల దూరంలోనే ఉండటంతో తప్పకుండా వెళ్ళాలని నిర్ణయించుకున్నాను.

యాత్ర ప్రారంభమయ్యే ఎల్లందు గ్రామానికి వెళ్ళే మార్గంలోనే మూడు రోజుల యాత్ర ఎలా ఉండబోతోందో చవిచూశాను. ఎల్లందు వెళ్ళే మార్గంలోనే రాత్రంతా కురిసిన చిరు జల్లులలో కడిగినట్లుగా పచ్చని ప్రకృతి దర్శనమిచ్చింది. రాబోయే మూడు రోజుల్లో ఈవిధమైన కడిగిన ముత్యం లాంటి ప్రకృతి, స్ఫూర్తినిచ్చే గ్రామస్థాయి ఇన్నోవేటర్ల కథలు, ఆప్యాయత నిండిన గ్రామస్తుల ఆతిథ్యం, ఉత్సాహ పరిచే బ్రిగేడియర్ కబుర్లు మాకోసం ఎదురు చూస్తున్నాయి.

యాత్ర మొత్తం ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండలు, గుట్టలు, లోయల మధ్య, చిట్టడవులు, పొలం గట్లమీద, ఒకేరకంగా ఆలోచించే యాత్రీకుల సాంగత్యంలో, మంచి స్ఫూర్తి, సలహాలు ఇచ్చే పెద్దలతో కలిసి అలుపు లేకుండా సాగిపోయింది. అలుపు వచ్చినట్టు అనిపిస్తే బ్రిగేడియర్ గారు చెప్పే ఇన్నోవేటర్ల కథలు, పల్లెసృజన పనిచేసే విధానము, ప్రకృతి గొప్పతనం, గ్రామీణ, పట్టణ అభ్యుదయానికి విభిన్న ఆలోచనా సరళులు మొదలైనవి ఉండనేవున్నాయి. ఎప్పుడైనా అయ్యో ఎండ ఎక్కువవుతోంది అనిపించినపుడు ప్రకృతి ఆశీర్వదిస్తోందా అన్నట్లు చల్లని జల్లులు పడి యాత్రీకుల సేద తీర్చి ఆనందాన్ని పంచేది. చాలామంది యాత్రీకుల మదిలో ఒకటే భావన. ఇలా ఏసీ గదులు వదిలేసి, ఎండలో నడిచి, వానలో తడిసి ఎన్నేళ్లయిందో! అని. ప్రకృతిమాతను పలకరిస్తూ అడుగులు వేస్తూ వుంటే శారీరక శ్రమ మర్చిపోవటమే కాక, మానసికోల్లాసం కలిగి, ఎనలేని ఉత్సాహంతో యాత్ర కొనసాగి పోయింది.



ఈ ఐదుగురు పిల్లలు వున్న చిత్రం నాకో కొత్త పాఠాన్ని నేర్పిన సందర్భం. ఆడుకుంటున్న ఈ పిల్లలని ఏం చేస్తున్నార్రా అని అడిగితే, అందులో అబ్బాయి "నేను మెత్తని గడ్డితో పక్షులు గుడ్లు పెట్టుకోవటానికి గూడు తయారు చేస్తున్నాను" అన్నాడు. మానవుడు ప్రకృతిని, అందులోని జీవ చరాలను ప్రేమించాలి అని చాటి చెప్పిన ఈ పిల్లల ఫొటో మీముందుంచుతున్నాను. చిత్రంలో పచ్చని గడ్డితో గూడు తయారు పట్టుకున్న పిల్లవాన్ని చూడవచ్చు.

యాత్రలో ఉత్సాహవంతులైన యువత కుతూహలం రేకిత్తించే ప్రశ్నలు అడుగుతూ వుంటే, తెలిసిన వాళ్ళు వాటికి తగిన జవాబు చెబుతూ వుంటే ఇది కదా జ్ఞానం సంపాదించే మార్గం అనిపించింది. అద్భుతమైన అనుభవాలతో కొత్త పద్ధతిలో పల్లె జ్ఞానాన్ని పంచి పెడుతున్న బ్రిగేడియర్ గారికి, పల్లెసృజన సభ్యులకి ఎంతో కృతజ్ఞతలు.

**ఓంకార్ నాథ్:**

గత ఆరు నెలల నుండి నేను 'పల్లెసృజన'తో కలిసి పని చేస్తున్నాను. ఈ 32వ చిన్నశోధయాత్ర నేను పాల్గొన్న నాలుగోది. ఈసారి ఒక కృత నిశ్చయంతో ఈ యాత్రలో పాల్గొన్నాను. గత కొన్ని సంవత్సరాలుగా బ్రిగేడియర్ గణేశం గారు ఏవిధంగా ప్రజలతో కలిసి పోతారు? కలిసిపోయి వారిని మాటల్లో పెట్టి గ్రామీణ ఇన్నోవేషన్లకి సంబంధించిన వివరాలు ఏవిధంగా సేకరిస్తారో కొద్దో గొప్పో గమనించినవాన్ని కాబట్టి నేనూ ఆయన అడుగు జాడల్లో ప్రయాణించి వివరాలు సేకరించే ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నాను. గ్రామస్తులని సరియైన పద్ధతిలో పలకరించి, వారి నమ్మకాన్ని చూరగొన్నట్టయితే వాళ్ళు మనుషులకి ఆనందంగా అనేక విషయాలు చెప్పుకొస్తారు. మన పటాటోపం చూపించకుండా, వాళ్ళ నమ్మకాన్ని గెలుచుకునే పద్ధతి అవలంభించాలి అంతే. దీన్నే మనసులో పెట్టుకొని నేను నాకు తారసపడ్డ ఒక రైతుతో సౌమ్యంగా నమస్కారం చేసి "మీతో కొంచెం మాట్లాడాలి, మీరు పనిమీద ఉన్నారా? సావకాశంగా ఉన్నారా?" అని అడిగాను. అతను "నేను పనిమీద పొలానికి పోతున్నాను, మీకేం కావాలి?" అని అడిగాడు. "నేను పట్నంవాన్ని, నాకు మీరు జొన్నలు ఎలా పండిస్తారో వివరంగా చెప్తారా?" అని అడిగాను. నేను అడిగిన పద్ధతి నచ్చిందో ఏమో కాని అతను చిరునవ్వు నవ్వి, నా చేయి పట్టుకుని అతని ఇంట్లోకి తీసుకు వెళ్ళాడు. ఇంట్లో వున్న ఒకే కుర్చీలో నన్ను కూర్చోమన్నాడు. "జ్ఞానం తెలుసుకోవటానికి వచ్చినవాన్ని నేను, ఇచ్చేవారు మీరు, మీరే కుర్చీలో కూర్చుని చెప్పండి" అన్నాను. చివరికి ఇద్దరం ఒక ఒప్పందానికి వచ్చి క్రింద నేలమీదనే కూర్చున్నాం. అప్పుడతను జొన్నలు పండించే విధానాన్ని మొదటి నుంచి చివరి వరకు చాలా వివరంగా చెప్పాడు.


పల్లె జనుల నుండి జ్ఞానం సంపాదించే మార్గం, బ్రిగేడియర్ గారు అవలంభించే మార్గం ఇదేనని అప్పుడు తెలిసింది. శోధయాత్రలో నేను నేర్చుకున్న మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.... యాత్రికులు ఒక విషయాన్ని తమతమ దృక్పథాలతో అర్థం చేసుకుంటారు. వారందరు అదే విషయం గురించి ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నపుడు ఒక విషయంమీద వున్న వివిధ దృక్పథాలను తెలుసుకునే అవకాశం వస్తుంది. ఈవిధంగా కేవలం చూడటమే కాదు, చూసిన దానిని గురించి మరొకరితో చర్చిస్తున్నపుడు జ్ఞానం వృద్ధి అవుతుంది. ప్రపంచంలో వున్న జ్ఞానాన్ని ఒక సముద్రం అనుకుంటే మనకి కలిగిన అనుభవాలతో మనం నేర్చుకున్నది అందులో ముంచిన గ్లాసు లాంటిది. తెలుసుకోవలసింది ఎప్పుడూ ఎంతో వుంటుంది. ప్రతిరోజూ కొత్తగా చదువు ప్రారంభించినట్లే వుంటుంది.

నామటుకి నాకు ఇతరులకి ప్రత్యేకించి వ్యవస్థకి ఇచ్చే సలహా ఏమిటంటే.... జీవితంపై మీ దృక్పథం మారాలి అంటే కనీసం ఒక్కసారైనా ఈ శోధయాత్రలో పాల్గొనాలి. ఇంతమంచి అవకాశమిస్తున్న పల్లెసృజన వారు ధన్యులు.

**సాయి కుమార్:**

నేను చెప్పేది రెండు భాగాలుగా చెప్తాను. ఒకటి 32వ చిన్నశోధయాత్రలో నా అనుభవాలు, రెండోది 'పల్లెసృజన' సంస్థకి వాలంటీర్‌గా నా అనుభవాలు.

ముందుగా శోధయాత్రను గురించి మాట్లాడు కుందాం. శోధయాత్ర అనేది జీవితంలో ఒక రకమైన ఆలోచనా సరళికి అలవాటైన వాఎరికి ఇంకొక పార్శ్వాన్ని చూపించే చక్కని మార్గం. రకరకాల వ్యక్తులని, విభిన్న మనస్తత్వాలని కలుసుకొని, తెలుసుకొనే అవకాశం శోధయాత్ర. శోధయాత్రలలో వ్యవసాయం గురించి, గ్రామీణ అభివృద్ధి గురించి, గ్రామస్థాయి ఇన్నోవేషన్ల గురించి వారి పరిధిలోనే వారి సమస్యలకి చుట్టూ లభించే వస్తువులతోనే పరిష్కారాలు కనుగొనే పద్ధతి ఒకటైతే, దీనిని వివరంగా విశ్లేషించి, బ్రిగేడియర్ గారు చెప్పటంతో జ్ఞానానికి ఒక



పరిపూర్ణత వస్తుంది. అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్లు అనిపిస్తుంది. నన్నడిగితే ఏవిధమైన పెద్ద మార్పులు చేయకుండా భవిష్యత్ శోధయాత్రలన్నీ ఇదే ప్రాతిపదికన, ఇదే పద్ధతిలో నడిస్తే చాలు. కాకపోతే ఈ విషయాలన్నీ గ్రంథస్తం చేసిన 'పల్లెసృజన' పత్రికకి అధిక ప్రాచుర్యం కల్పించి, దాని సర్క్యులేషన్ పెంచటంలో మనమందరమూ బాధ్యత వహించాలని నా సూచన.

ఇక గత కొద్ది కాలంగా నేను పల్లెసృజనకి వాలంటీర్‌గా పని చేస్తూ 'ఇగ్నైట్' పోటీలలో అయితేనేమి, స్కౌటింగ్ సర్వేలలో అయితేనేమి, ప్రదర్శనలు ఏర్పాటు చేయటంలో అయితేనేమి, పల్లెసృజన ఇతర కార్యక్రమాలలో అయితేనేమి, గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో క్రియాశీలకంగా పాల్గొంటున్నాను. అకస్మాత్తుగా నాకుండే స్నేహితుల సంఖ్య కొన్ని వేలకు పెరిగిపోయింది. పల్లెసృజన కుటుంబంలోని వాళ్ళంతా నావాళ్ళయిపోయారు. పల్లెసృజనతో నేను పని చేసిన అనుభవం నా ఉద్యోగ ప్రయత్నాలలో చెప్పుకొని ప్రస్తావిస్తే నాకు మంచి ఫలితముంటుందని ఖచ్చితంగా చెప్పగలను. నాకు ఉద్యోగం వచ్చి ఎక్కడికైనా వెళ్ళిపోయినా, నాకు పల్లెసృజనతో వున్న సంబంధం ఎప్పటికీ తెగిపోదని, దీనికై శ్రమిస్తునే వుంటానని మాట ఇస్తున్నాను.

**శివప్రసాద్:**

ఈ యాత్ర గ్రామాల గురించి, ప్రకృతి గురించి నాకున్న ఆలోచనలనే మార్చేసింది. మొదటిరోజు తోటి యాత్రీకులతోటి ఎక్కువ మాట్లాడక పోవటం వలన ఒంటరిగా అనిపించింది. అడుగులు భారంగా పడ్డాయి. రెండో రోజు ఉదయాన్నే కొమురారం గ్రామంలో నిద్ర లేవగానే సందడి మొదలైంది. యాత్రీకులంతా ఒకరినొకరు పలకరించుకుంటూ





కబుర్లు చెప్పుకుంటూ పోతే ఎన్నాళ్ళనుంచో పరిచయం వున్నవాళ్ళలాగా అనిపించి అన్నదమ్ముల్లా కలిసిపోయాం. నిజమైన ప్రకృతి, స్వచ్ఛమైన గాలి అంటే ఏమిటో తెలిసొచ్చింది. ప్రతి పదిహేను నిమిషాలకి ప్రకృతి చిత్రపటం మారిపోతూ వచ్చింది. ఎన్ని చిత్రాలో, ఎన్ని రంగులో! ఎన్ని వాగులో, ఎన్ని సెలయేళ్లో!! గొడుగు లేకుండా వానలో తడవటం, తల తుడుచుకోకుండా, గట్లవెంబడి పరిగెత్తడం, చిన్న పిల్లలమైపోయాం. వేలు లక్షలు ఖర్చు పెట్టి కులూ మనాలి, కూర్గ్ లేదా ఊటీ వెళ్ళకుండానే ఐసులేని కాశ్మీర్ పర్వతాలన్నీ మాకు కనిపించాయి. అకస్మాత్తుగా వచ్చే మేఘాలు, చెప్పకుండా వచ్చి తడిపేసి పోయే వానలు, ఆప్తులలాగా మెలిగే గ్రామస్తులు, యాత్రీకులు చాలా ఆనందంగా గడిచిపోయాయి ఆ మూడు రోజులూ. ఇవన్నీ ఒకయెత్తయితే ప్రతి యాత్రలో తప్పనిసరిగా ఉండే రాత్రి ప్రయాణం ఒకటని చెప్పుకోవాలి. నిశ్శబ్దమైన ప్రకృతి ఎంత వివరంగా కథలు చెప్తోందో అది అనుభవించిన వారికే తెలుస్తుంది. నాకే కాదు, మిగిలిన వారందరి తరుఫునా నేను చెప్పగలను శోధయాత్ర అనేది అద్భుతమైన అనుభూతి.

నేను నా కొత్త స్టార్టప్ కంపెనీ ఎలా ప్రారంభించాలి అని ఆలోచనల చికాకులో ఉండగా ఈ శోధయాత్ర నా చికాకులన్నీ పోగొట్టి, ప్రశాంతంగా మార్గం వెతుక్కొనే పద్ధతి సుగమం చేసిందని చెప్పుకోవాలి. త్వరలోనే కొత్త కంపెనీ ప్రారంభిస్తాను. గడియారం చూసే అవసరం లేకుండా, జేబులో సెల్‌ఫోన్ లేకుండా మూడు రోజులు గడిపామా అని తిరుగు ప్రయాణంలో గాని గుర్తుకు రాలేదు. బ్రిగేడియర్ గారు లేకుండా శోధయాత్రను ఊహించుకోలేము. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా శోధయాత్రలో పాల్గొనాలని సలహా ఇస్తున్నాను. ●



# జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి
రెడీ టు సేల్' ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## చేపలను ఎండబెట్టే పరికరం

**సమస్య – పరిష్కారం :**

చేపలను పట్టిన తర్వాత పచ్చి చేపలను అమ్మటమే కాకుండా మేలైన ధర రావటం కోసం నిలువ వుంచుకుని తర్వాత వాడుకోవటానికి వీలుగా చేపలను ఎండబెట్టి అమ్ముతూ వుంటారు. కాకపోతే ఈ చేపలను ఎండబెట్టడం అనే ప్రక్రియకి చాలా సమయం పడుతుంది. అదేవిధంగా ఎండబెట్టేటపుడు వాటిని పశు పక్ష్యాదుల నుండి కాపాడుకోవటం కూడా కష్టమవుతుంది. ఈ సమస్య పరిష్కారానికై మణిపూర్ రాష్ట్రానికి చెందిన మైబమ్ దేబేన్ సింగ్ అనే ఇన్నోవేటర్ సులువుగా చేపలను ఎండబెట్టేందుకు ఒక పరికరాన్ని రూపొందించాడు. మూత పెట్టడానికి వీలుండే ఈ పరికరంలో చేపలు మామూలు పద్ధతిలోకన్నా త్వరగాను, సమంగా ఎండటానికి ఆస్కారముంటుంది.

**పరికరం :**

ఈ పరికరాన్ని రెండు అరలుగా రూపొందించాడు దేబేన్ సింగ్. చతురస్రాకారంగా వుండే పైభాగంలో చేపలను వేస్తారు. దాని క్రింద గరాటా రూపంలో వున్న భాగంలోబొగ్గు, ఊక వేస్తారు. రేకులతో తయారు చేసిన ఈ పరికరంలో బొగ్గు ఊకలకు మంట పెట్టినపుడు రంధ్రాలు ద్వారా పైభాగంలోకి వేడి వెళ్ళి పైన పెట్టిన చేపలు ఎండుతాయి. ఎండ తక్కువగా వుండే ప్రదేశాలలో, ఎండలు రాని కాలాలలో ఈ పరికరం చాలా ఉపయోగకారిగా వుంటుంది. ఈ పరికరం మూడు రకాల సైజులలో (చిన్న, పెద్ద, మధ్యరక) లభిస్తుంది.

**సాంకేతిక వివరాలు :**

- క్రింద బొగ్గు, ఊక వేసే భాగం, పైన చేపలు ఎండబెట్టే భాగంతో నేరుగా సంబంధం కలిగి వుంటుంది. ఈ రెండింటికి మధ్య రంధ్రాలు గల ఒక రేకు ఏర్పాటు చేయబడి వుంటుంది. క్రింద బొగ్గు వేడిగా మారినపుడు ఆ వేడి నేరుగా రేకులోని రంధ్రాల ద్వారా పైభానికి వెళ్ళి చేపలు ఎండటానికి దోహదపడుతుంది.





❀ క్రింది భాగంలో బొగ్గు, ఊక మండినపుడు ఆ వేడి రంధ్రాలు గల రేకు ద్వారా పైభాగంలోకి వెళ్ళి అక్కడ ఉంచిన చేపలను వేడి చేస్తుంది. పైన వున్న చేపలను వేడి చేసే భాగంపైన గాలి చొరబడకుండా మూత పెట్టే ఏర్పాటు ఉంటుంది. దీనివల్ల ఉత్పన్నమైన వేడి వృధా కాకుండా త్వరగా చేపలు ఎండుతాయి.

❀ ఎండబెట్టే చేపలు, పరిమాణాన్ని బట్టి 100 నుంచి 150 గ్రా. బొగ్గు/ ఊకలతో ఒకటి లేదా రెండుసార్లు చేపలను ఎండబెట్టుకోవచ్చు.

**ముఖ్యాంశాలు :**

❀ చేపలు ఎండటానికి మామూలుగా పట్టే సమయంకన్నా చాలా తక్కువ సమయంలో ఎండబెట్టుకోవచ్చు.

❀ ఖర్చు కూడా చాలా తక్కువగా వుంటుంది.

❀ బొగ్గు, ఊక ఉపయోగిస్తాం కనుక కరెంటుతో పనిలేదు.

❀ ఎండబెట్టేటపుడు మూత మూసి వుంచుతాం కనుక పశు పక్ష్యాదులనుండి రక్షణ లభిస్తుంది.

**పురస్కారాలు :**

❀ 2013లో ఎన్ఐఎఫ్ వారి 7వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో ప్రోత్సాహక బహుమతి లభించింది.

**వివరాలకు సంప్రదించండి:**

**పల్లెసృజన, సుభాష్, ఫోన్: 96528 01700**
E mail: subhash4@gmail.com,
Phone: +91 79 26732456/ 2095, Fax : +91 79 26731903
E mail: bd@nifindia.org, web : www.nif.org.in

## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.


సోలార్ సెల్ ఛార్జర్


వివిధ రకాల శుద్ధిపరిచే సేంద్రియ ద్రావణాలు


శ్రీతైలం

యూరియా


సోలార్ స్ప్రేయర్


కరెంటు స్తంభాలనెక్కే చెప్పులు

హైదరాబాద్ వచ్చినపుడు 'పల్లెసృజన' కార్యాలయాన్ని తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.

'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :
77, రోడ్ నెం. 3, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959,
సెల్ : 96528 01700.

# చెక్క బొమ్మలపై ఎక్కువ కాలం మన్నే కూరగాయల రంగులు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి రెడీ టు సేల్' సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జె. శశిమోహన్

**సమస్య – పరిష్కారం :**

ప్లాస్టిక్‌ను నిషేధించాలి అన్న నినాదం ముమ్మరం అవుతున్న ఈ రోజులకు ఎంతో ముందునుంచే మనదేశంలోని చాలా ప్రాంతాల్లో ప్లాస్టిక్ బొమ్మలు రాకముందునుంచి కూడా అందమైన చెక్క బొమ్మలు తయారు చేయటం, ఉపయోగించడం చేస్తూనే వున్నాం. ప్రత్యేకించి తెలుగు ప్రాంతాల్లో, విశాఖపట్నం జిల్లా ఏటి కొప్పాక, నిర్మల్ ప్రాంతాలు వీటికి ప్రసిద్ధి చెందినవి. దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొందాయి. పర్యావరణాన్ని రక్షించటం కోసమే కాక, వాడే వారి ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో వుంచుకొని చాలా కాలం నుంచి రసాయనాలతో తయారు చేసిన రంగులు కాక, సాంప్రదాయంగా కూరగాయలతో తయారు చేసిన సేంద్రియ రంగులు ఉపయోగిస్తూ వచ్చారు. కాకపోతే ఇవి త్వరగా వెలిసి పోవటం జరుగుతూ వుండేది. ఈ కారణంగా ఈ బొమ్మలకి గిరాకీ తగ్గిపోతుంది అన్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సి.వి. రాజు అనే ఇన్నోవేటర్ కూరగాయల రంగులు త్వరగా వెలిసి పోకుండా ఉండటానికై వాటిలో కలపటానికి ఒక విధమైన సేంద్రియ లక్క లాంటి పదార్థాన్ని తయారు చేశాడు.

**వస్తువు :**

చెక్క బొమ్మలు తయారు చేసే విశాఖ జిల్లాలోని ఏటికొప్పాక ప్రాంతంలో రకరకాలచెక్క బొమ్మలు అగర్ బత్తి, కొవ్వొత్తి స్టాండులు, కుంకుమ భరిణలు, గాజులు, లక్క పిడతలు మొదలైనవెన్నో తయారు చేస్తూ వుంటారు. లేత్





మిషన్‌ను ఉపయోగించి, ప్రత్యేకించి మెత్తగా వుండే 'అంకుర్' చెక్కను బొమ్మలు చేయటానికి ఉపయోగిస్తారు. దీనిని 'తరణి' పద్ధతి అంటారు. రంగు వేయటానికి కూడా బ్రష్షుతో కాక, ఈ పద్ధతిలోనే వేస్తూ వుంటారు. మామూలుగా వీరు వేసే కాయగూరల రంగులు త్వరగా వెలిసి పోతూ వుండటంతో సి.వి. రాజు గారు ఆ రంగులలోనే ఎక్కువ కాలం మన్నేలా ఏ రంగూ లేని లక్క లాంటి పదార్థం తయారు చేశారు. దీనితో వేసిన రంగులు చాలాకాలం మెరుపుతో వుండటమే కాక, ఎక్కువ కాలం మన్నుతాయి కూడా.

**సాంకేతిక వివరాలు :**

❀ లేత్‌పై తరణి పద్ధతిలో రంగులు వేసేటపుడే వేసే రంగులలో ఈ లక్కలాంటి పదార్థం కలపడం జరుగుతుంది.

❀ బొమ్మలు చేయటానికి ఉపయోగించే ప్రత్యేకమైన అంకుర్ చెట్ల చెక్క లేత పసుపు రంగులో వుంటుంది. దానిపైన ఎంత తేలికపాటి రంగైనా చక్కగా నప్పుతుంది.

**ముఖ్యాంశాలు :**

❀ కూరగాయల రంగులతో కలిపి ఈ లక్కను వాడుతారు కనుక పర్యావరణానికి ఎటువంటి హాని కలుగదు.

❀ స్వతహాగా రంగులేని పదార్థం కనుక ఈ లక్కను ఏ రంగుతోనైనా కలిపి వేసుకోవచ్చు.

❀ దీన్ని వాడటం వలన బొమ్మలపై రంగులు తళతళ లాడుతూ కనిపిస్తాయి.

❀ బొమ్మలను తయారు చేయటానికి వాడే చెక్క, వాటిపై అద్దిన రంగులు రెండూ పర్యావరణానికి హాని కలిగించనివే.

❀ సాంప్రదాయ వృత్తులను పరిరక్షిస్తూ, సాంప్రదాయ పద్ధతిలో, సాంప్రదాయ రంగులతో ఆధునిక డిజైన్లు కలబొమ్మలను తయారు చేయడం వీరి ప్రత్యేకత.

❀ ఏరకమైన బొమ్మలయినా లేత్ మిషన్ మీద చేయటమే ఏటికొప్పాక వారి ప్రత్యేకత.

**పురస్కారాలు :**

❀ 2002లో ఎన్ఐఎఫ్ వారి 2వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో



రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది.

**వివరాలకు సంప్రదించండి :**

**పల్లెసృజన, సుభాష్, ఫోన్ : 9652801700**

**E mail: subhash4@gmail.com,**
**Phone: +91 79 26732456/ 2095, Fax : +91 79 26731903**

## సంవత్సరానికి మూడుసార్లు కాసే మామిడి రకం అంటు మొక్కలు

పాఠకులకు మనవి, 'జగదాంబ ఎన్-1, ఎన్-2 రకం మామిడి మొక్కలు సంవత్సరంలో మూడు సార్లు కాయలు కాసే ఈ మొక్కలు కావలసిన వారు క్రింది బ్యాంకు అకౌంట్‌లో డబ్బులు జమ చేయగలరు. ఒక మొక్క రూ. 600/–లు

పూర్తి వివరాలకు సంప్రదించండి:

సుభాష్ చందర్, మేనేజింగ్ డైరెక్టర్, క్రియేటివ్ మైండ్స్,

ఫోన్:96528 01700, 040-27111959

బ్యాంకు అకౌంటు వివరాలు :

Name of the A/c: Creative Minds
A/c No: 510101006285094
IfScode : CORP0000640
Corporation Bank, Sainikpuri Branch









ప్రదర్శనలు

# గత మాసాల్లో పల్లెసృజన పాల్గొన్న వివిధ ప్రదర్శనలు - కార్యక్రమాలు

## రూరల్ ఇన్నోవేటర్స్ స్టార్టప్ కౌన్సిల్ -2019 (ఆర్.ఎస్.ఐ.సి.-2019) ప్రదర్శనలో 'పల్లెసృజన' ఇన్నోవేటర్ల ప్రతిభ



కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి చేతుల మీదుగా రూ. 50 వేల నగదు పురస్కారం జ్ఞాపికను అందుకుంటున్న ఇన్నోవేటర్ అల్లాడి ప్రభాకర్



కేంద్ర మంత్రి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న ఇన్నోవేటర్ వన్నం తిరుపతి



బ్రిగేడియర్ పోగుల గణేశం చేతులమీదుగా జ్ఞాపికను అందుకుంటున్న ఇన్నోవేటర్ జలీల్



ఇన్నోవేటర్లతో పల్లెసృజన అధ్యక్షులు బ్రిగేడియర్ పోగుల గణేశం



అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ఘట్‌కేసర్, హైదరాబాద్ బోధనా సిబ్బంది పునాది స్థాయి ఇన్నోవేషన్లను చూసేందుకు పల్లెసృజన కార్యాలయాన్ని సందర్శించడమైనది.



ప్రదర్శనలో ఇన్నోవేటర్ అశోక్‌ను అభినందిస్తున్న కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్



వేదికపై అతిథులతో 'పల్లెసృజన' అధ్యక్షులు బ్రిగేడియర్ పోగుల గణేశం



కార్యక్రమంలో పాల్గొన్న ఇన్నోవేటర్లతో బ్రిగేడియర్ గణేశం

నిజామాబాద్ ఇన్నోవేటర్ 'చిన్ని కృష్ణుడు' వరి పొలాన్ని సందర్శించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మరియు ఇతర అధికారులు, అనధికారులు





## విజయవాడ ప్రదర్శనలో 'పల్లెసృజన'







'నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్' (నాటా) సౌజన్యంతో తెలంగాణ మంత్రి కెటీఆర్ చేతులమీదుగా ఆసు యంత్రాల వితరణ కార్యక్రమం



# 9వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో బహుమతి పొందిన ఇన్నోవేషన్లు




- 'ఎన్.ఐ.ఎఫ్. సౌజన్యంతో...

స్వేచ్ఛానువాదం : జమ్ములమడక శశిమోహన్

## బియ్యం నుండి రాళ్ళను, ఊకను వేరు చేసే యంత్రం

**జాతీయ స్థాయి ప్రోత్సాహక పురస్కారం - వ్యవసాయ యంత్రాలు**

**ఇన్నోవేటర్ : మోహన్ శర్మ, బీర్‌భం జిల్లా, పశ్చిమ బెంగాల్**



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని బీర్‌భం జిల్లాకు చెందిన 50 సంవత్సరాల మోహన్ శర్మ వడ్రంగి పని చేస్తూ వుండేవాడు. తలుపులు, కిటికీలతో పాటు, రకరకాల చెక్క సామాగ్రి చేయడం ఇతని ప్రత్యేకత. 2014 ప్రాంతంలో ఇతను బియ్యం నుండి రాళ్ళను, ఊకను, చెత్తను వేరు చేసే యంత్రాన్ని తయారు చేసి సుమారు 2,400 యంత్రాలను అమ్మాడు కూడా. చేతితో తిప్పే లేదా కరెంటుతో తిరిగే చెక్క పంఖా ఆధారంగా పని చేసే ఈ యంత్రం సైజును బట్టి బియ్యం గింజలను కూడా వేరు చేస్తుంది.

ఆరుగురు పిల్లల్లో రెండవ వాడైన మోహన్ శర్మ 10వ తరగతి చదువుతుండగా మధ్యలోనే ఆపేసి తన తండ్రికి వడ్రంగి పనిలో సహాయపడాల్సి వచ్చింది. చేతినిండా పని లేకపోయినా, కటిక దరిద్రం అనుభవిస్తున్న తండ్రి దగ్గర వడ్రంగి పనిలోని మెళకువలన్నీ నేర్చుకున్నాడు. ఇతనికి దాదాపు 22 సంవత్సరాలున్నపుడే బియ్యపు గింజలను వేరుచేసే యంత్రం కనిపెట్టాలనే ఆలోచన వచ్చింది. ఎంతో కష్టపడి మూడుసార్లు ప్రయత్నించి నాలుగోసారి సఫలీకృతుడు అయ్యాడు. వివాహం అయిన తర్వాత వేరు కాపురం పెట్టి, తాను వేరే వర్క్‌షాప్ ప్రారంభించాడు. పనులలో ఇతని భార్య చేదోడు వాదోడుగా ఉండటమే కాక, ఇద్దరు కొడుకుల సంరక్షణా చూసుకుంటుంది. పెద్దకొడుకు పదవ తరగతి వరకు చదివిన తర్వాత తండ్రికి చేదోడు వాదోడుగా ఉండసాగాడు. చిన్నకొడుకు డిగ్రీ చదువుతూ చదువు ఆపేసి, సమాజ సేవకుడయ్యాడు. వీరి వర్క్‌షాప్‌లో తలుపులు, కిటికీలు మొదలైన చెక్క సామాన్లే కాక, బియ్యాన్ని వేరు చేసే యంత్రాలను కూడా తరచూ తయారు చేస్తూ వుంటారు. విచిత్రమేమిటంటే ఇతను మొదటిసారి ఈ యంత్రాన్ని తయారు చేసినపుడు ఇది చాలా చక్కటి ఇన్నోవేషన్ అని



కుటుంబ సభ్యులే నమ్మలేదు. క్రమంగా ఈయన భార్య తాను బియ్యం ఏరడంలో ఈ యంత్రం ఎంత సహాయకారిగా ఉందో అని గ్రహించి తాను సంతృప్తి పడిన తర్వాత నలుగురికీ చెప్పి క్రమంగా తమ ఊరిలోనే కాక, పొరుగు గ్రామాలలో కూడా యంత్రం అమ్మకానికి దోహదపడింది.

సాధారణంగా వడ్లు దంచిన తర్వాత వాటిలోని పొట్టు తీసేసేందుకు తూర్పారబట్టారు. ఈ తూర్పు ఆరబట్టడానికి పైనుంచి ఒకరు ధాన్యము, చెత్త, రాళ్ళ మిశ్రమాన్ని క్రిందకి పోస్తూ వుంటే, మరొకరు చేతితో కాని, ఫ్యాన్‌తో కాని గాలి కొడుతూ వుంటే ఆ గాలికి తేలికైన చెత్త, ఊక దూరంగా కొట్టుకుపోయి ధాన్యం ఒకచోట కుప్పగా పడుతుంది. లేదా వడ్రంగుల చేత తయారు చేయబడిన 'జల్లెడ' తో కూడా బియ్యాన్ని వేరు చేస్తారు. ఈ పద్ధతి అందరూ చేస్తున్నదే అయినా, దీనికి చాలా సమయము, శ్రమ అవసరమౌతాయి. తాను వడ్రంగి పని చేస్తున్నపుడు బియ్యం వేరు చేయటానికి కూడా ఒక యంత్రం తయారు చేయాలి అన్న ఆలోచన కలిగింది. కొంచెం ఎత్తయిన ప్రదేశంలో ఒకరు నిలుచొని పైనుంచి చెత్తతో కూడిన ధాన్యాన్ని పోయడం శ్రమతో కూడుకున్న పని కనుక అక్కడ ఒక డబ్బాను ఏర్పాటు చేసి అందులో ధాన్యం వేస్తూ వుంటే, అది క్రింద పడే చోట ఒక ఫ్యాను ఏర్పాటు చేస్తే సరిపోతుంది అనుకున్నాడు. ఈవిధంగా కొంత వరకు శ్రమ తగ్గించాడు. దీనికి అదనంగా నాలుగు చెక్క డబ్బాలలో ఊక, రాళ్ళు, బియ్యము, నూక వేరువేరు డబ్బాల్లో పడేలా ఏర్పాటు చేశాడు. మొత్తం యంత్రం ఒక పెద్ద డబ్బా ఆకారంలో వుంటుంది. పైన చెత్తతో కూడిన బియ్యంపోస్తే, మధ్యలోనున్న ఫ్యాను గాలి దాటి, క్రింద నాలుగు భాగాలలో చెత్త, రాళ్ళు, ఊక, బియ్యం వేర్వేరు డబ్బాల్లో పడిపోతుంది.

ఈ యంత్రం మనిషి చేతితో తిప్పుతూ పని చేయించుకోవచ్చు లేదా ఒక చిన్న మోటారును కూడా ఏర్పాటటు చేసుకోవచ్చు. తూర్పు ఆరబెట్టడానికి బ్లోయర్ ఫ్యాన్‌ను ఉపయోగించడం జరిగింది. గంటకు 400 నుండి 450 కిలోల బియ్యాన్ని సేకరించుకోవచ్చు. ఫ్యాను నిమిషానికి 280 చుట్లు తిరిగేలా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యంత్రం కేవలం ధాన్యం నుండి బియ్యం వేరు చేయడానికే కాక, ఇతర పప్పులు, గోధుమలకు కూడా పనికి వస్తుంది. చేతితో పనిచేసే యంత్రాలు రూ. 7,000/–లు, మోటారుతో పని చేసేది రూ. 10,000/–లకు విక్రయిస్తూ వుంటాడు. ఇతను యంత్రాలను ముందు తయారు చేసి వుంచకుండా, వినియోగ దారుల నుండి ఆర్డరు వచ్చినపుడు మాత్రమే తయారు చేసి ఇస్తూ వుంటాడు. ఈమధ్య ఇతనికి రైతులనుండే కాక, రైస్ మిల్లులు, పిండిమరల యజమానుల నుండి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. స్వంత జిల్లా, రాష్ట్రమే కాక, ఝార్ఖండ్ లాంటి రాష్ట్రాల నుండి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. ఇతని వద్దనుండి యంత్రం కొనుగోలు చేసినవాళ్ళు తాము కేవలం బియ్యమే కాక, ఆవాలు, నువ్వులు, గోధుమలు మొదలైన ఇతర పంటలకు కూడా ఉపయోగించుకుంటున్నామని చెప్తున్నాడు. ఎన్.ఐ.ఎఫ్. ప్రతినిధులు ఇటువంటి చాలామందిని కలిసి వారు చెప్పింది నిజమేనని నిర్ధారణ చేసుకున్నారు.

ఇతనివద్దనుండి మొట్టమొదటి యంత్రం కొన్న రైతు తాను ఈ యంత్రాన్ని 28 సంవత్సరాల క్రితం కొన్నానని, దాదాపు 20 సంవత్సరాలకి పైగా ఎటువంటి రిపేర్లు లేకుండా వాడుకున్నానని అన్నాడు. కొన్నవారంతా ఈ యంత్రం ఎంతో

ఉపయోగకరంగా ఉందని, తామెంతో లాభపడ్డామని, తాము ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సమయాన్ని కూడా ఆదా చేసుకున్నామని అన్నారు. యంత్రం కొన్న అందరు కూడా ఈ యంత్రం వలన వచ్చే లాభాలతో పోల్చుకుంటే ఈ యంత్రం కొనటానికి అయిన ఖర్చు నామమాత్రమే అన్నారు.

మోహన్ శర్మ నివసించే గ్రామం చుట్టు ప్రక్కల గ్రామాలు బీర్‌భం, దుంకా జిల్లాలలో దాదాపు అందరివద్ద ఈ యంత్రం ఉండటంతో స్థానికంగా ఆర్డర్లు రావటం లేదని, దూర ప్రాంతాల వారి వద్దనుండి ఆర్డర్లు వస్తే తన వ్యాపారం మళ్ళీ పుంజుకుంటుందని, దానికై ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. ఉన్న సమస్యకి పరిష్కారం కనుగొనటానికి కొత్తరకంగా ఆలోచిస్తే సమాధానాలు లభిస్తాయని, దానికి కొంత సృజనాత్మకత జోడిస్తే ప్రతి సమస్యకీ పరిష్కారం కనుగొనవచ్చునని అంటాడు మోహన్ శర్మ.

# రిమోట్ కంట్రోల్‌తో పంట పొలాలకు నీరు కట్టడం

**జాతీయ రాష్ట్ర స్థాయి బహుమతి – వ్యవసాయ విభాగం**
**ఇన్నోవేటర్ : సురేంద్రసింగ్ సుద్దా, హనుమాన్‌ఘర్, రాజస్థాన్**



రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన హనుమాన్ ఘర్ ప్రాంతంలో నివసించే 21 సంవత్సరాల సురేంద్రసింగ్ సుద్దా ఒక యువ ఇన్నోవేటర్ 12వ తరగతి వరకు చదివిన ఇతను పంట పొలాలకి కాలువల ద్వారా నీరు అందించే ప్రక్రియలో మడవలు (వాల్వ్) తెరవటానికి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించే పద్ధతి కనుగొన్నాడు. దీనితో రైతు తానే వెళ్ళి మడవలను మూయటం తీయటం చేయకుండా కూర్చున్న చోటునుండే రిమోట్ నొక్కడం ద్వారా నీటి పారుదలను నియంత్రించడానికి వీలు కలిగింది.

వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సురేంద్ర సింగ్ నలుగు సంతానంలో ఒకడు. చదువు కొనసాగించమని కుటుంబ సభ్యులు ఎంత బలవంతం చేసినా నూతన ఆవిష్కరణలు చేయాలి అన్న తపనతో ఇతను చదువుకు స్వస్తి చెప్పి, చిన్నతనం నుంచి కూడా ఇంకేవిషయం మీద దృష్టి మరలకుండా కేవలం సమస్యలను వెతకడం, పరిష్కరించుట కొరకు మాత్రమే తన సమయాన్ని వెచ్చించేవాడు. ఇతనికి ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయడమన్నా, రిపేరు చేయడమన్నా చాలా ఇష్టం. అందుకే తనకు ఇష్టమైన ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే చాలా సమస్యలకు పరిష్కారం చూపించాడు. నూర్పిడి యంత్రానికి రిమోట్ కంట్రోల్ స్విచ్, మనుషులు కాని, పశువులు కాని ఎక్కడ ఉన్నాడో తెలియజేసే 'రక్షా కంకణం', వికలాంగులకు రిమోటిక్ అంగాలు, ఎలక్ట్రానిక్ స్విచ్‌లు, మోటార్లు లాంటివి ఎన్నో కనిపెట్టాడు. దీక్షగా ఇటువంటి వస్తువులనే తయారు చేస్తూ వుండటంతో 8వ తరగతి పరీక్షలో ఫెయిలయ్యాడు. చక్కగా చదువుకొనే విద్యార్థి ఎందుకు పెయిలయ్యాడు అని తెలుసుకోవటానికి ఇతని అధ్యాపకుడు ఇంటికి రాగా, తాను ఎలక్ట్రానిక్ రంగంలో చేస్తున్న వివిధ ప్రాజెక్టులను ఆయనకు చూపాడు. ఆయన ఆశ్చర్యపోయి, మెచ్చుకొని, సురేంద్ర తల్లిదండ్రులతో చదువు అంటే పుస్తకాలు చదివితేనే వచ్చేది కాదు, ఇతనికి ఏ విషయంపై ఆసక్తి వుందో దాన్ని కొనసాగించనివ్వండి, ఫ్రీగా వున్నపుతే చదువుకోమనండి అని సలహా ఇచ్చి వెళ్ళిపోయాడట. దాంతో ఇంట్లో ఇతనికి కావలసినంత ప్రోత్సాహము, స్వేచ్ఛ లభించాయి.

ఇంటివారు కూడా ప్రోత్సహించడంతో తన పూర్తి కాలాన్ని తనకిష్టమైన ఎలక్ట్రానిక్స్ ద్వారా సమస్యలకి పరిష్కారం కనుగొనడంలో వెచ్చించ సాగాడు. ఇతని తండ్రి ఇంట్లోనే ఒక చిన్నపాటి ప్రయోగశాలను ఏర్పాటు చేసుకోవడానికి సహకరించాడు. 12వ తరగతి పాసైన తర్వాత డిగ్రీ కొరకు ఏ కళాశాలలో చేరకుండా నూతన ఇన్నోవేషన్లు చేయటంలోనే సమయం వెచ్చించాడు. ఏదైనా వ్యాపారం చేసుకొమ్మని ఇంట్లోవాళ్ళు చెబుతున్నా, ఎలక్ట్రానిక్‌కి సంబంధించిన 50 ఇన్నోవేషన్లు చేశాను అంటాడు సురేంద్ర. తనచుట్టూ వున్న వ్యక్తులను గమనించి, వారికి ఎదురైన ఇబ్బందులను గుర్తించి, వాటికి పరిష్కారం చూపించడంలోనే తనకు ఆనంద, ఉంది అటాడు. వారి సమస్యలు తనకి స్ఫూర్తినిస్తాయని, కొత్త యంత్రాలు, పరికరాలు కనుగొనమని ప్రోత్సహిస్తాయని చెప్తాడతను. ఇతను ఎన్నో స్థానిక, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, ఎన్నో బహుమతులు గెలుచుకున్నాడు.



స్వతహాగా వ్యవసాయ కుటుంబంలో, అవే పరిసరాలలో పెరగటం వలన తన తండ్రితో పాటు ఇతర రైతులు వ్యవసాయంలో అనేక సమస్యలను ఇతను చూశాడు. పొలానికి నీళ్ళు పెట్టడంలో అర్ధరాత్రి పూట చలికాలంలో స్వయంగా వెళ్ళి నీళ్ళు పెట్టడానికి మోటార్ ఆన్ చేయడంతో పాటు పొలం తడవటానికి ప్రధాన కాలువ పైన వేరు వేరు చోట్ల మడవలు తెరవటం, మూయటం గమనించాడు. ఒక మడవ తెరిచిన తర్వాత ఆ ప్రాంతం పొలం మొత్తం తడిచాక మరో మడవ తెరవటానికి పోలంలోని గట్టు చివర నుండి కాలువ వరకు రావటం, పోవటం ఎంతో శ్రమతో కూడుకున్న పని అని తెలుసుకున్నాడు. దీన్ని తగ్గించటానికి అర కిలో మీటరు దూరం నుండి మడవలకు ఏర్పాటు చేసిన వాల్వులను రిమోట్ ద్వారా తెరిచి, మూసే పద్ధతిని కనిపెట్టాడు. ఈ ఇన్నోవేషన్ ద్వారా ఇతనిని మెచ్చుకోని రైతు లేడు. మాకు ఎంత శ్రమ తప్పించావురా అని పొగిడారు.

ఎన్.ఐ.ఎఫ్. వారు ఇతని ఇన్నోవేషన్‌ను గుర్తించి, తమ ఫ్యాబ్ ల్యాబ్ (ఫ్యాబ్రికేషన్ ల్యాబొరేటరీ)లో ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించి దీనిని ఇంకా అభివృద్ధి చేయటానికి అవకాశం కల్పించారు. దీనివలన భూమిలో తేమను బట్టి వాల్వులు వాటంతట అవే తెరుచుకోవడం, మూసుకోవడం జరిగిపోవటానికి అవకాశం కలిగింది. ఈ నమూనాను ప్రస్తుతం క్షేత్ర పరీక్షలు చేయడానికి వివిధ పొలాలలో వాడుతున్నారు.

సమస్యలు ప్రతిచోటా వుంటాయి. సమస్యను అందరిలాగా చూడకుండా, ప్రత్యేకమైన దృక్కోణం నుండి చూసి, వైవిధ్యంగా ఆలోచించి, సులభతరమైన పరిష్కారం కనుగొన్న వాడే 'ఇన్నోవేటర్'. అదే తాను చేస్తున్నానని, తాను జీవితాంతం దేశానికి, రైతులకు ఇలాగే సేవ చేస్తూ వుండిపోవాలని, ఇంట్లోవాళ్లు కోరినట్లు వ్యాపారం ప్రారంభించి డబ్బు చేసుకోవాలన్న కోరిక తనకు లేదని అంటాడు సురేంద్ర. ●

## ఎన్.ఆర్.వి. లకు విన్నపము

ప్రతి గ్రామంలో ఎన్.ఆర్.వి. (నాన్ రెసిడెంట్ విలేజర్స్) ఉంటారు. ఉద్యోగ రీత్యా లేదా వ్యాపార రీత్యా తమ గ్రామానికి దూరంగా స్థిరపడిన వారు చాలామంది తమ గ్రామం పట్ల మక్కువ వున్నవారై వుంటారు. అటువంటి వారు తమ గ్రామం కోసం ఏదైనా ఒక మంచి పని చేయాలన్న తపన కలిగిన వారు కూడా వుంటారు. అటువంటి వారు కేవలం రూ. 1,000/-లతో 5 సంవత్సరాల పాటు తమ గ్రామానికి ఒక మంచి పుస్తకాన్ని అందిస్తే మీకు మంచి పేరు రావటం, సంతృప్తి కలగటంతో పాటు, మరుగున పడివున్న ఎన్నో ఇన్నోవేషన్లు వెలుగులోకి వస్తాయి, మరెన్నో ఇన్నోవేషన్లను గురించిన సమాచారం మీ గ్రామానికి చేరి, వారు వినియోగించుకునే సదుపాయం కలుగుతుంది.



గ్రామం నుండి వెలుపల జీవనం సాగిస్తున్న మీ మిత్రులకు ఈ విషయం తెలియజేయండి. వారు 'పల్లెసృజన' పత్రికకు చందా పంపి, ఈ పత్రిక వారి గ్రామాలకు వచ్చే ఏర్పాటు చేస్తారు. ఈ ప్రయత్నం వల్ల తెలుగు రాష్ట్రాలలోని అన్ని గ్రామాలకు త్వరలో 'పల్లెసృజన' చేరుతుందని ఆశిస్తున్నాము. -ఎడిటర్

మీ చందాను పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు :
M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023
జమ చేసిన తర్వాత మీ చిరునామాను స్పష్టంగా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.
పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959, సెల్ : 8125799904, 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org



పంట అయిపోయిన వెంటనే డ్రిప్పు పైపులను సులభంగా తీసివేసేందుకు

# వంట పాత్రలతో పరికరం

- పల్లె వీరరాఘవ రెడ్డి

2019వ సంవత్సరం, అక్టోబర్ 2న 150వ గాంధీ జయంతిని ఆనందంగా జరుపుకున్న సమయంలో మహాత్మా గాంధీ గారు ప్రేరేపించి తయారు చేయించి, ఉపయోగించిన 'రాట్నం' ఒక ఇన్నోవేటర్‌కు స్ఫూర్తిగా నిలవడం యాదృచ్ఛికమే అయినా యావత్ రైతాంగం ఇది ఎంతో ఆనందించాల్సిన సమయం.

ప్రకాశం జిల్లా సంత మాగలూరు మండలం, గురిజేపల్లి గ్రామానికి చెందిన 56 సంవత్సరాల రావి రమేష్ బాబు గారికి ముగ్గురు మగ సంతానం. పెద్దబ్బాయి హనుమంతరావు చెన్నయ్ నగరంలో అధ్యాపక వృత్తిలో స్థిరపడి పోగా, చిన్నబ్బాయి శ్రీనివాస్ హైదరాబాద్ నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేసుకుంటున్నాడు. ఇక మూడవ అబ్బాయి అనిల్ మతిస్థిమితం సరిగ్గా లేని కారణంగా తనకు తోచినంత వరకు రమేష్ బాబు వ్యవసాయ పనుల్లో సహకరిస్తూ వుంటారు. వీరి భార్య నాగేంద్రం కూడా వ్యవసాయ పనులలో చేదోడు వాదోడుగా వుంటారు. వీరిది 5 ఎకరాల పొలం కలిగిన సన్నకారు రైతు కుటుంబం.

రమేష్‌కు 1990లో నాడు తన గ్రామానికి బస్సులు లేని కారణంగా ప్రక్కన వున్న ప్రధాన రహదారి నుండి బస్సు దిగి వస్తున్నాడు. అప్పుడు ఆ ప్రాంతం ఫ్యాక్షన్ గొడవలతో అట్టుడికిపోతూ వుండేది. అలాంటి పరిస్థితుల్లో కొందరు ఫ్యాక్షనిస్టులు విసిరిన ఒక బాంబు పేలకుండా రహదారి మధ్యలో పడిపోయి వుండిపోయింది. చీకటి కావటం వల్ల తనకు తెలియకుండా ఆ బాంబుపైన కాలు వెయ్యడంతో అది అప్పుడు పేలటం వల్ల ఇతని పాదం ఛిద్రమై దాదాపు పాదాన్ని తొలగించి వేశారు వైద్యులు.

చిన్నప్పటి నుండి వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవనం కొనసాగిస్తున్న రమేష్ కుటుంబం అనుకోని, ఊహించని ఈ సంఘటనతో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా వ్యవసాయాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. తనకున్న పొలంలో మిర్చి, ప్రత్తి, కూరగాయలు లాంటి పంటలు వేస్తూ వుంటాడు. పొలానికి నీరు పెట్టేందుకు తనకు జరిగిన సంఘటన వల్ల నీరు కట్టలేని పరిస్థితి, తన పిల్లలు చిన్న వారు కావడం, భార్య వల్ల నీరు పెట్టడం కుదరక పోవటంతో తన పొలానికి బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ఏర్పాటు చేయించాడు రమేష్ బాబు.

డ్రిప్ ఇరిగేషన్ వేయించినప్పుడు పంట ముగిసిన వెంటనే ఆ పైపులను చుట్టలుగా చుట్టి ఇంట్లో భద్రపరచుకొని పొలాన్ని దున్నుకోవటం తప్పనిసరి. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పైపులను చుట్టలుగా చుట్టి ఇంట్లో భద్రపరచుకొని పొలాన్ని మరుసటి సంవత్సరం పంట కొరకు తయారు చేసుకుని, పంట విత్తుకున్న తర్వాత మళ్ళీ ఈ పైపులను పొలంపైన ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుంది. ఆ పైపులను అలాగే పొలంపైన వుంచినచో సేద్యాలు చేసుకోవటానికి ఆటంకంగా వుంటాయి, పైగా ఎండాకాలం పైపులు ఎండలో వుండటం వల్ల త్వరగా పాడైపోయే ప్రమాదం కూడా వుంటుంది.

ఈ పైపులను చుట్టాలంటే చాలా ఇబ్బందితో



కూడుకున్న పని. పెద్ద పెద్ద చుట్టలుగా ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు కలిసి చుట్టలుగా చుట్టాల్సి వుంటుంది. వాటికి అయ్యే ఖర్చు కూడా చాలా ఎక్కువ కావటంతో పాటు ఎంతో శ్రమతో కూడుకున్న పని. పైగా ఇలా చేతితో చుట్టిన చుట్టలు మళ్ళీ పొలం వేయటానికి వెళ్ళినప్పుడు చిక్కుపడిపోయి మరో రకమైన ఇబ్బందికి గురి కావాల్సి వుంటుంది. డ్రిప్పు పైపులు తియ్యటం, మళ్ళీ పొలంలో వెయ్యటం కూడా చాలా ఇబ్బంది, ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఖర్చులను భరించేంత స్థోమత లేని రైతు కుటుంబం తనది. ఈ సమస్యకి ఏదైనా పరిష్కారం చేసుకుంటే బావుంటుంది అని ఆలోచించాడు రమేష్‌బాబు.

అప్పుడు అతనికి తోచించి గాంధీ గారు ఉపయోగించిన రాట్నం దీనికి పరిష్కారం అని. తనకు ఆలోచన వచ్చిందే తడవుగా సమీప పట్టణానికి వెళ్ళి ఒక ఇనుప కడ్డ (యాంగ్లర్), ఒక వంట చేసుకునే సిల్వర్ పాత్ర, రెండు పెద్ద వంట పాత్రలపై మూతగా వేసే తట్టలను కొనుగోలు చేసుకుని ఒక వెల్డింగ్ షాపువద్దకు వెళ్ళి తన ఆలోచనను చెప్పి తనకు అనువైన విధంగా డ్రిప్పు పైపులు చుట్టేందుకు అనువైన పరికరం చేయించుకున్నాడు రమేష్.

ఈ పరికరంలో పైపు చుట్టకు సమానమైన బరువులో ఒక చక్రం (స్టాండు) ఏర్పాట చేయించాడు, వాటి మధ్యలోఒక ఇనుప కడ్డీని ఏర్పాటు చేసి, ఆ కడ్డీని తిప్పేందుకు వీలుగా ఒక 'పిడి' ఏర్పాటు చేయించాడు. ఇక ఆ చక్రానికి మరో వైపున తాను కొనుగోలు చేసిన పాత్రల మూతల్లో ఒకదాన్ని శాశ్వతంగా వుండేలా ఏర్పాటు చేయించి, మధ్యలో ఒక పాత్రను ఏర్పాటు చేశాడు, మరో చివర అవసరమైనపుడు తీసి వేయటానికి అనువుగా మరో మూతను ఏర్పాటు చేశాడు. ఈ రెండు మూతలకు పాత్రకు కొద్దిగా పై భాగంలో మూడు చోట్ల రంధ్రాలను సమాంతరంగా ఏర్పాటు చేయించాడు. శాశ్వతంగా ఏర్పాటు చేసిన పాత్ర మూతకు మాత్రం మరోచోట డ్రిప్ పైపు దూరేంత పెద్దదైన రంధ్రాన్ని ఏర్పాటు చేయించాడు. పరికరం మొత్తం తయారు చేయటం అయిపోయాక తన ఆలోచనలకు అనువుగానే ఈ పరికరం తయారైందని నిర్ధారించుకుని దాన్ని తన గ్రామానికి తీసుకుని వచ్చాడు.

తన పొలంలోని పైపులను చుట్టాలి అనుకుని అక్కడికి తీసుకు వెళ్ళిన తర్వాత తాను తయారు చేసిన పరికరంలోని పాత్రల మూతలకు ఏర్పాటు చేసిన మూడు రంధ్రాలలో ఒక ప్లాస్టిక్ వైరును దూర్చిన తర్వాత, డ్రిప్ పైపు ఒక కొసను శాశ్వతంగా ఏర్పాటు చేసిన మూతలోని పెద్ద రంధ్రంలో దూర్చి, దాన్ని అలాగే చేతితో పట్టుకుని పరికరానికి ఏర్పాటు చేసిన రాట్నం లాంటి పిడిని తిప్పుతూ వుంటే డ్రిప్పు పైపు కదులుతూ ఈ చక్రానికి చుట్టుకోవటం తనకెంతో ఆనందం అనిపించింది. తను ఏర్పాటు చేసిన ఇరుప్రక్కల మూతలకు సమానంగా చుట్టిన పైపు వచ్చిన తర్వాత బయటి వైపు వున్న మూతను తొలగించి, అందులో ముందుగానే ఏర్పాటు చేసుకున్న ప్లాస్టిక్ తాడు ముక్కతో చుట్టబడిన పైపును మూడు చోట్ల ముడి వేయటంతో ఆ పైపు ఇక ఎటువంటి చిక్కులు పడకుండా ఎన్ని రోజులైనా ఇలాగే వుంటుందని నిర్ధారించుకున్నాడు. ఆ తర్వాత ఎండాకాలం తన పొలాన్ని తన అభీష్టం మేరకు రూపు చేయించి, మళ్ళీ పంట విత్తిన తర్వాత డ్రిప్పు పైపులను ఎంతో సునాయాసంగా పొలంలో ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ పరికరంలో రెండు పాత్రల మూతలకు బదులుగా ఇనుప రేకును ఏర్పాటు చేయవచ్చు, కానీ వాటి ఖరీదు ఎక్కువ





కావటమే కాదు, అది బరువుగా కూడా అవుతుంది అని ఆలోచించిన రమేష్ వీటికి సిల్వర్ పాత్రలే సరియైనవి తేలిగ్గా వుండటంతో పాటు దాదాపు ఇనుప రేకులతో సమానంగా మన్నికగా వుంటాయి అని భావించడం, ఇలా చేయటం వల్ల ఈ పరికరాన్ని ఎక్కడికైనా, సులువుగా తీసుకు వెళ్ళవచ్చు అన్న పరిష్కారం ఇతని ఆలోచనా ధోరణికి అద్భుతమైన తార్కాణం.

ఇలా తయారైన పరికరంతో తన పొలంలో తీరిక సమయాల్లో పైపును చుట్టుకున్నా ఎటువంటి అలుపు లేకుండా రోజుకు ఒక ఎకరం పైపులను చుట్టుకున్నాడు. ఇది చాలా సులభంగా వుండటంతో తన ఆలోచన సరైనదే అని ఎంతో ఆనందించాడు రమేష్. మళ్ళీ ఈ పైపులను పొలంలో పరవాలి అనుకున్నపుడు ఒక వ్యక్తి ఒక కర్రకు ఈ పైపు చుట్టను దూర్చి పట్టుకుంటే, మరో వ్యక్తి ఆ పైపును లాగుకుంటూ పొలం గట్టు వరకు వెళ్ళటం వల్ల అక్కడ కూడా కూలీల ఖర్చు తగ్గటమే కాక, ఎటువంటి చిక్కు లేకుండా సునాయాసంగా పొలంలో డ్రిప్పు పైపులన ఏర్పాటు చేయటం జరుగుతోందని గ్రహించాడు.

ఈ పైపులను చుట్టాలన్నా, మళ్ళీ పొలంలో ఏర్పాటు చేయాలన్నా ఎకరాకు కనీసం ఇద్దరు వ్యక్తులు అవసరమౌతారు. అలాంటిది ఒకే వ్యక్తి రోజుకు కేవలం ఇదే పనిమీదనైతే రెండెకరాల పొలంలోని పైపును సునాయాసంగా, ఎలాంటి అలుపు లేకుండా చుట్టుకుని రాగలడు. అలాగే మళ్ళీ పొలంలో ఏర్పాటు చేయాలన్నా ఇద్దరు వ్యక్తులు రోజుకు ఒక ఎకరం పొలం మాత్రమే చేయగలరు. అలాంటిది ఇలా చేయటం వల్ల రోజుకు రెండు నుండి మూడు ఎకరాల పొలంలో పైపులను ఏర్పాటు చేయగలరు. అంటే రోజుకు ఎకరానికి ఇద్దరు మనుషుల చొప్పున ఒక్కో మనిషికి 400 వందల రూపాయల కూలీ ప్రకారం రెండు ఎకరాలకుఅ 1600 ఖర్చవుంది. అలాంటిది కూలీలతో చేయించుకున్నా కేవలం 4 నుండి 6 వందల రూపాయల ఖర్చు కావటం వల్ల కూలీల ఖర్చును ఆదా చేయగలిగాడు. అంతే కాకుండా, పని కూడా సులువుగా మారటంతో ఎటువంటి ఆటంకం, వృథా సమయం లేకుండా తన పని చేసుకోగలుగుతున్నాడు రమేష్

ఈ పరికరం మొత్తం తయారు కావడానికి రమేష్‌కు ఒక యాంగ్‌లర్ పట్టా, రెండు మూతలు, ఒక గడ్డపార ముక్క రెండు బేరింగులు కలిపి మొత్తం అయిన ఖర్చు రూ. 2,800 మాత్రమే. ఇందులో తయారు చేసినతను రూ. 700 తీసుకున్నాడు. ఈ ఖర్చంతా కేవలం ఒకే సంవత్సరంలో తనకు తీరిపోయిందని అంటున్నాడు. దీన్ని తయారు చేసి ఇప్పటికి 5 సంవత్సరాలైంది. దీన్ని తయారు చేసుకోవటం కూడా చాలా సులభమని, ఎవరైనా కాసేపు ఒక వెల్డింగ్ షాపు అతనివద్ద కూర్చుంటే ఒక గంటలో తయారు చేసుకోవచ్చని అంటాడు రమేష్.

ఒక రాట్నం తిరిగే ఆలోచనతో ఈ పరికరాన్ని తయారు చేసిన ఒక సామాన్య రైతు రమేష్‌కు తాను ఒక ఇన్నోవేటర్‌ను అన్న విషయం తెలియదు. పునాది స్థాయి ఇన్నోవేటర్లు అందరూ ఇలాగే వుంటారు. తమ అవసరాలకు పరికరాలు తయారు చేసుకుంటారు, కానీ ఇది ప్రజలందరికి పరిచయమైతే ఎంతోమంది రైతులు తమ కూలీల ఖర్చును మిగుల్చుకుని, తమ వ్యవసాయ పెట్టుబడులను తగ్గించుకునే అవకాశముందని తెలియదు.

రమేష్ తయారు చేసుకున్న ఇలాంటి పరికరాలను బిందు సేద్యం చేస్తున్న రైతులందరూ ఆచరించి, తమ వ్యవసాయ ఖర్చులను ఎంతోకొంత తగ్గించుకుంటారని ఆశిస్తోంది 'పల్లెసృజన'. మీరూ ఇలాంటిది తయారు చేసుకోవాలనుకుంటే సంప్రదించండి.....

**ఇన్నోవేటర్ రావి రమేష్ ఫోన్ నెం. 7799100534**



## డా. ఎపిజె అబ్దుల్ కలాం

# ఇగ్నైట్ పోటీలు 2020

> "నేర్చుకోవటం వల్ల సృజనాత్మకత వస్తుంది
> సృజనాత్మకత ఆలోచనలకి దారి తీస్తుంది
> ఆలోచనలు జ్ఞానాన్నిస్తాయి
> జ్ఞానం మిమ్మల్ని గొప్పవాళ్ళను చేస్తుంది"

**'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ - ఇండియా'** పాఠశాల విద్యార్థుల కొరకు వారి స్వంత సాంకేతిక ఆలోచనలు మరియు సృజనల జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నది.

**'డా. ఎపి.జె. అబ్దుల్ కలాం ఇగ్నైట్ పోటీలు-2020'** కి దరఖాస్తులు పంపుటకు **చివరి తేది 31 ఆగస్టు, 2020.** ఎన్ఐఎఫ్ పిల్లల సృజనాత్మకత మరియు ఇన్నోవేషన్ దినంగా జరుపుకునే మన మాజీ రాష్ట్రపతి దివంగత డా. ఎపిజె అబ్దుల్ కలాం గారి జయంతి రోజు (అక్టోబర్ 15)న విజేతల పేర్లు ప్రకటిస్తుంది.

అర్హమైనవి అని భావించిన ఇన్నోవేటివ్ ఐడియాలు/ప్రాజెక్టులను 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' గుర్తించి, వాటి అభివృద్ధికి, పేటెంట్‌కు సహకరిస్తుంది. 12వ తరగతి (10+ ఇంటర్మీడియట్) వరకు చదువుతున్న విద్యార్థులు (పాఠశాలేతర విద్యార్థులు, 17 సంవత్సరాల లోపు చిరంజీవులు కూడా) తమ ఎంట్రీలను తమ చిరునామా, పిన్ కోడ్, సెల్ ఫోన్‌తో సహా ఒక కాగితంపై వివరంగా వ్రాసి పోస్టు ద్వారా ఈ క్రింది చిరునామాలకు, లేదా ఈ-మెయిల్ ignite@nifindia.org ద్వారా పంపవచ్చు. ఆన్‌లైన్‌లో ద్వారా కూడా పంపవచ్చు.

**పూర్తి వివరాలకు సంప్రదించండి :**
**www.nif.org.in/ignite**

**National Innovation Foundation-India**
**Grambharati, Amarapur, Gandhinagar- Mahudi Road,**
**Gandhinagar - 382650, Gujarat, India.**
**Tel : 02764 261131/ 32/ 38/ 39, Fax : 011 43851803**
**E-mail : ignite@nifindia.org, web : www.nif.org.in/ignite**

gian

# ఇతర రాష్ట్రాల పల్లె కబుర్లు

## నీరు కావలసినపుడు చెట్లు కూడా సెల్‌ఫోన్‌కు యస్‌యంయస్ ఇస్తాయి !

ఇజ్రాయిల్‌కు చెందిన వృక్షశాస్త్రవేత్త డా. ఏరన్ రవే, భూగర్భ శాస్త్రవేత్త డా. ఆర్యే నాడ్లర్‌లు సమిష్టిగా ప్రయోగాలు చేసి చెట్లు తమకు అవసరమైనపుడు రైతు కంప్యూటర్‌కు గానీ, సెల్‌ఫోన్‌కు గానీ యస్.యం.యస్. ద్వారా తమ అవసరాన్ని తెలియజేసే పద్ధతిని రూపొందించారు. సుత్తిలాంటి ఓ చిన్న పరికారన్ని చెట్లు బుడములో గాని, వేరులో గాని అమర్చడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. వీరిరువురు ఈ పద్ధతిని చవకగా ఇళ్ళల్లో వాడటానికి, వాణిజ్యపరంగా వాడటానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని క్యాలిఫోర్నియాలోని రైతులు ఈ పద్ధతిని అరటి, మామిడి, చీని పంటలలో వాడటానికి ఉత్సాహం చూపుతున్నారు. ఈ పద్ధతివలన నీటి వినియోగపు ఖర్చు 50 శాతం వరకు తగ్గించవచ్చునని, అది కరువు ప్రాంతాల్లో చాలా ఉపయోగకరంగా వుంటుందని దీని రూపకర్తలు అంటున్నారు.



## రసంపీల్చే పురుగు, గొంగళి పురుగు నివారణకు :

ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి పంటలకైనా నష్టం చేసేవి రసంపీల్చే పురుగులు, గొంగళి పురుగులు. వీటి నివారణకి రకరకాల పద్ధతులున్నా, గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ జిల్లా కళ్యాణ్‌పూర్ తాలూకాకి చెందిన 'పర్బత్ భాయ్ హాజీభాయ్ భాటియా' పూర్తి సేంద్రియ పద్ధతిలో చాలా విజయవంతంగా ప్రయోగించి సఫలం చెందుతున్నాడు. ఆయన పద్ధతి ప్రకారం ఒక కిలో వేప ఆకులు, కిలో సీతాఫలం ఆకులు, కిలో ఉమ్మెత్త ఆకులు, కిలో కలబంద ఆకులకి 250 గ్రా. ఉల్లి, 250 గ్రా. ఎండుమిర్చి, 250 గ్రా. వెల్లుల్లి, 200 గ్రా. పొగాకు పొడిల మిశ్రమానికి 10 లీటర్ల నీటిని చేర్చి మూతపెట్టిన బాండాలో సన్నని సెగపై మరిగించాలి. బాగా మరిగిన తర్వాత మిశ్రమాన్ని చల్లార్చి వడకట్టాలి. ఈ వడకట్టిన మిశ్రమంలో 2 లీటర్ల గోమూత్రం, 250 గ్రా. బెల్లం చేర్చి బాగా కలియతిప్పాలి. ఈ మిశ్రమాన్ని పంటపై పిచికారి చేస్తే రసంపీల్చే పురుగులు, గొంగళి పురుగులను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు.

**పశువులలో అతిసార నివారణకు చింతచెట్టు బెరడుతో చికిత్స :**

ఇన్నోవేటర్ : **మంజులాబేన్ ధీరూభాయ్ పటేల్,** ఖాతా ఫల్యా గ్రామం, ఖాట్వాడీ పోస్ట్ & తాలూకా, వాల్సర్ జిల్లా – 396385, గుజరాత్. **మొబైల్ : 099046 52689.**

కొన్నిసమయాలలో పశువులు పచ్చిమేత ఎక్కువగా తిని, లేదా చెడిపోయిన, కుళ్ళిపోయిన పదార్థాలు తిన్న ఫలితంగా అతిసార వ్యాధి బారిన పడుతుంటాయి. పేడలో దుర్భరమైన వాసన వుండి, రక్తము, చీము కూడా పడుతూ వుంటాయి. దీనికి సరియైన జాగ్రత్త తీసుకోకపోతే పశువు చనిపోయే ప్రమాదం కూడా ఉంది. దీని నివారణకై మంజులా భేన్ చింతచెట్టు బెరడును వాడుతుంది. ఆమె 500 గ్రా. చింతచెట్టు బెరడును తీసుకుని బాగా ఎండబెట్టి, కాల్చి బూడిద చేస్తుంది. రెండు స్పూన్ల ఈ బూడిదలో 300 మి.లీ. నీటిని జోడించి, బాగా కలిపి పశువుకి రోజుకి రెండుసార్లు చొప్పున



రెండు రోజులపాటు తాగిస్తుంది. దీంతో మంచి ఫలితం ఉంటుంది. తానీ పద్ధతిని తన తండ్రివద్ద నేర్చుకున్నానని, ఇప్పటికీ ఇదే వాడుతున్నానని చెప్పారామె. వైద్యం జరుగుతున్నపుడు పశువుచేత ఏవిధమైన పచ్చిదాణా తినిపించకూడదు. నీరు మాత్రం సమృద్ధిగా తాగిస్తూ వుండాలని జాగ్రత్తలు చెప్పిందామె.

**2. పశువు తిరిగి చూలుకు రాకపోతే నెమలి ఈకతో వైద్యం:**

ఇన్నోవేటర్ : **కాంజీభాయ్ ధాన్‌జీ ఠాకూర్,** టోరారా గ్రామం, హార్జీ తాలూకా, పాతాన్ జిల్లా. గుజరాత్. **మొబైల్ : 078742 95588.**

ఒకసారి ఈనిన పశువులు ఒక్కొక్కప్పుడు రెండవసారి చూలుకు రావటం ఆలస్యమవుతూ వుంటుంది. ఇటువంటి సందర్భాలలో తాను చెప్పిన చిట్కా వాడితే మంచి ఫలితం ఉంటుందని అంటున్నారు కాంజీభాయ్. నెమలి ఈకలోని వెంట్రుకల కొసభాగాలను కత్తిరించి, సజ్జ రొట్టెలలో చుట్టి పశువుచేత తినిపించాలి. ఇలా ఒక్కసారి మాత్రమే చేయాలి. దీనివలన పశువు తిరిగి చూలుకు వచ్చే అవకాశాలు మెరుగుపడతాయి.



ఈ పద్ధతిని మేమూ పరీక్షించి సఫలీకృతమైనామని చెప్తున్నారు ప్రతాప్‌జీ ఠాకూర్, కాలోజీ ధాంజీ ఠాకూర్, కానాభాయ్, ఖేంగాభాయ్, బార్వాద్‌లు.

**3. వంగ తోటలో ఆకుముడత పురుగు నివారణ:**

ఇన్నోవేటర్ : **ముఖేష్ భాయ్ అమతాభాయ్ రబారీ,** బిలియా గ్రామం, సిద్ధాపూర్ తాలూకా, పాతన్ జిల్లా. గుజరాత్. **మొబైల్ : 096381 95920.**

వంగ తోటల్లో ఆకుముడత పురుగు పెద్ద సమస్యగా వుంటుంది. వాతావరణం మబ్బుగా వుండి, మంచు ఎక్కువ కురుస్తున్న ప్రదేశాలలో రసం పీల్చే పురుగు చేరి అది ఆకుముడతకు దారి తీస్తుంది. దీనివలన వంగచెట్టు కొత్త ఆకులు వేయలేదు, చిగురు కూడా రాదు. పర్యావసానంగా పంట దిగుబడి దెబ్బతింటుంది. ఇటువంటి పరిస్థితుల్లో ముఖేష్ భాయ్ రాబరి జిల్లేడు, గన్నేరు, గోమూత్రం, నాచు ఉపయోగించి స్వంతంగా క్రిమి సంహారిణిని తయారు చేసుకుంటారు.

రెండున్నర కిలోల జిల్లేడు ఆకులు, రెండున్నర కిలోల గన్నేరు ఆకులను మెత్తగా నూరి, ఆ మిశ్రమానికి 10 లీటర్ల నీటిని జోడించి సన్నని సెగపై చాలాసేపు మరగనివ్వాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రమంలో రెండున్నర లీటర్ల గోమూత్రము, ఒక కిలో నాచు/ పాచిని కలిపి 24 గంటలసేపు కదలకుండా ఉంచాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి, 500 మి.లీ. ద్రావణాన్ని పంటపై పిచికారి చేయాలి. ఈవిధంగా రోజు విడిచి రోజు చొప్పున ఆరు రోజులపాటు పిచికారి చేయాలి. దీనితో పంటను ఆశించిన తెగులు నశించి కొత్త చిగురు వేసి పంట పూతకు వస్తుంది.

ముఖేష్‌భాయ్ రాబరీ తనకున్న 5 బీగాల పొలంలో కాయగూరలే కాక, పశువులకై గడ్డిని కూడా పెంచుతూ వుంటాడు. మూడవ తరగతి వరకే చదువుకున్న ఇతను గత 32 సంవత్సరాలుగా కొత్త విషయాలను తెలుసుకుని సేంద్రియ వ్యవసాయంలో కొత్త పద్ధతులను అవలంభిస్తూ వుంటాడు.

**4. కాయగూరల్లో తెల్లదోమ నివారణకి మందు:**

ఇన్నోవేటర్ : **మంగళ్‌భాయ్ ధాంజీభాయ్ బోయా,** తనికీ గ్రామం, ధర్మపూర్ తాలూకా, వాల్సాద్ జిల్లా. గుజరాత్. **మొబైల్ : 097242 50739.**

చలికాలంలో చిక్కుడు మరియు ఇతర కూరగాయల పంటలకి తెల్లదోమ, రసంపీల్చే ఆకుపచ్చ పురుగులు సాధారణంగా ఆశిస్తూ వుంటాయి. నీరుపెట్టే పంటలపై ఇవి ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. ఇటువంటి పరిస్థితి వచ్చినపుడు మంగళ్‌భాయ్ బూయా వేపాకు, గోమూత్రంతో క్రిమి సంహారక మందును తయారు చేసుకుంటూ వుంటాడు. ఆయన తన వంగ, చిక్కుడు పొలంలో ఈ తెల్లదోమ, రసంపీల్చే పురుగులు కనిపించి నపుడు 5 కిలోల సన్నగా తరిగిన వేపాకులను 10 లీటర్ల నీటిలో కలిపి 2 రోజులు మురగబెడ్తాడు. ఆ తర్వాత ఈ ద్రావకాన్ని వడకట్టి ఈ మిశ్రమానికి 3 లీటర్ల గోమూత్రాన్ని కలుపుతాడు. 3 లీటర్ల ఈ ద్రావకాన్ని పురుగు సోకిన పంటపైన మూడురోజులకొకసారి చొప్పున పురుగు నశించేంత వరకు పిచికారి చేస్తూ వుంటాడు. కొన్ని సమయాలలో ఈ రసంపీల్చే పురుగు నాశనం కాకపోయినా, ఈ మందులోని చేదు రుచి వలన అవి మొక్కల రసాన్ని పీల్చటం మానేస్తాయి. గోమూత్రం క్రిమి సంహారిగానే కాకుండా మొక్క ఎదుగుదలకు కూడా సహాయకారిగా వుంటుంది. ఈ పద్ధతిని తమ పూర్వీకులనుండి పాటిస్తున్నామని చెప్తున్నాడు మంగళ్‌భాయ్.

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

National Innovation Foundation-India



ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

## జాతీయ 12 వ ద్వైవార్షిక పోటీలు

**పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు**

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 12వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయమూ లేకుండా రూపొందించిన పునాది స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృతుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మురికి వాడల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపకరణాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సలహాలు తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

ఉత్తమమైన వాటిగా గుర్తించ బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ** రెండవ **బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను వివిధ వర్గాలలో ఇవ్వబడును.** జీవిత కాలపు సాఫల్యత పురస్కారం క్రింద రూ. 7,50,000లు గొప్ప ఇన్నోవేటర్‌కు లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా ఏర్పరచుకొన్న వారికి ఇవ్వబడును. అంతే కాదు ప్రోత్సాహక బహుమతి క్రింది రూ. 10,000లను వివిధ వర్గాలలో ఎన్నుకోబడిన ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.

ఇవే కాక పునాది స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెతికి వెలికి తీయటానికి దోహదపడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పునాది స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా జర్నలిస్టులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2021** లోగా మాకు చేరేలా పంపండి.

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation,**
**C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.**
**Phone: (02764) 261131/32/ 38/ 39, Fax: (079) 26731903, Email: campaign@nifindia.org, Website: www.nif.org.in**

సూచన : వృత్తిపరమైన అనుభవం కలవారు లేదా వృత్తి కళాశాలలో చదువుకొనే విద్యార్థులు ఎన్.ఐ.ఎఫ్. నుండి ఏవిధమైన ఆర్థిక సహాయానికి కాని, పురస్కారాలకు కానీ అర్హులు కారని గమనించవలెను. అయినప్పటికీ అటువంటి వారు గ్రామస్థాయి ఇన్నోవేషన్లకి మెరుగు దిద్దినట్లయితే ఎన్.ఐ.ఎఫ్. వారిని గుర్తిస్తుంది. అర్హత వివరాలు, ఇతర మార్గదర్శకాలకై http://www.nif.org.in/announcement సంప్రదించండి. లేదా **'పల్లెసృజన' కార్యాలయాన్ని (ఫోన్ : 040–27111959)** సంప్రదించండి.

# జ్ఞానయజ్ఞం
## పల్లె జ్ఞానాన్ని మీ గ్రామాలకూ అందించండి

**"నలుగురికి మేలు చేయండి, మీకూ మేలు జరుగుతుంది" అని పెద్దలు చెపుతూ వుంటారు. నలుగురికీ పనికివచ్చే పని చేస్తే వారికి మేలేమో కాని, ఎంత సంతృప్తి మనకు మిగులుతుందో చేసిన వారికే తెలుస్తుంది.**

ఇప్పుడు 'పల్లెసృజన' నలుగురికి కాదు, నలభై మందికీ కాదు, నాలుగు వందల మందికి మేలు చేసే మార్గం, అవకాశం మీకు కల్పిస్తోంది. పర్వదినాలకి, పుట్టిన రోజులకి, వివాహాలకి మమ్మల్ని గుర్తుంచుకోండి అని ఏదో ఒక బహుమానం ఇవ్వటం మన ఆచారం. అదే బహుమానం ఇచ్చిన వారికే కాక, సమాజానికి కూడా ఉపయోగ పడితే, ఆ ఆనందం మనకు ద్విగుణీకృత మవుతుంది. ఆ తృప్తికి మనకు అవధులు వుండవు.

మేము కోరేదల్లా మీరు పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలు లాంటి పర్వదినాల్లో మీ మిత్రులకి మీ పేరుమీద వారికి పల్లెసృజన సభ్యత్వం కల్పించండి. ఇంకొంచెం కొత్తగా ఆలోచిస్తే....! మీరు పల్లెసృజన సభ్యత్వాన్ని మీ గ్రామ పంచాయితీ పేరున ఇవ్వండి!! మీ మిత్రుల సొంత ఊర్లలోని గ్రామ పంచాయితీల పేరున ఇవ్వమని వారిని కూడా ప్రోత్సహించండి!!! మీ కారణంగా అక్కడి ప్రజలు ఎంతోమంది గ్రామీణ ఇన్నోవేషన్లను గురించి తెలుసుకుంటారు. మీ మరియు మీ మిత్రుల గ్రామాలను జ్ఞానంతో కనెక్ట్ చేసినవారవుతారు. అప్పుడు మీకు కలిగే తృప్తిని గురించి ఆలోచించండి. మీరు చేసిన ఈ చిన్న ఖర్చుకి మీకెంత ఫలితం వచ్చిందో మీకే తెలుస్తుంది. ఒక గ్రామానికి కేవలం రూ. 1,000ల సభ్యత్వం చెల్లిస్తే 5 సంవత్సరాల పాటు వారికి కొత్తరకం జ్ఞానాన్ని, మీ గ్రామంలో ఎవరైనా ఇలాంటి ఇన్నోవేటర్లు వుంటే వారికి ఉజ్వల భవిష్యత్తును అందించిన వారవుతారు. ఒక్కసారి ఆలోచించరా దయచేసి. చందా వివరాలు ఈ సంచిక వెనక పేజీలో ఇవ్వబడ్డాయి.

ఈ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయండి, మన గ్రామీణ ఇన్నోవేషన్లను వెలుగులోకి తీసుకు వచ్చి, దేశాభ్యుదయానికి తోడ్పడండి. మన తెలుగు రాష్ట్రాల్లోని 30 వేల గ్రామాలను 'పల్లెజ్ఞానం' తో అనుసంధానం (కనెక్ట్)చేయండి. ఇలా చేయటం వల్ల మన స్వదేశీ ఇన్నోవేషన్లు, రైతుల కొరకు రైతులు తయారు చేసిన ఇన్నోవేషన్లు విరివిగా ప్రచారంలోకి వచ్చి, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను ఆర్జించేందుకు మీరూ సహకరించిన వారవుతారు. సభ్యత్వ వివరాలు ఈ సంచిక వెనక కవర్ పేజీపైన ముద్రించబడినవి.

**- ఎడిటర్.**



# ఆయుర్వేద జ్ఞాన మథనం

# ఔషధ గుణాలున్న 'ఇంగువ, సోయాబీన్'



'ఇంగువ–సోయాబీన్'లలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. సోయాబీన్ పాలల్లో అత్యంత ఔషధ గుణాలు దాగున్నాయి. శరీరంలో పేరుకుపోయివున్న అధిక క్రొవ్వును తొలగించటంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. మధుమేహం, మానసిక వత్తిడులను ఈ పాలు ఎంతో సమర్థవంతంగా నిరోధిస్తాయి. మహిళల్లో నెలసరులు సమయానికి రాక పోవటం వల్ల ఎన్నో రకాల క్యాన్సర్‌లకు కారణమవుతున్నాయి. అటువంటి వారికి నిజమైన సంజీవని ఈ సోయాబీన్ పాలు. అంతే కాదు చర్మ సౌందర్యానికి కూడా సోయాబీన్ పాలను ఉపయోగించుకోవచ్చు. సోయాబీన్ పాలను శరీరానికి బాగా మర్దనా చేసుకుని ఒక గంట తర్వాత సున్నిపిండితో స్నానం చేసినట్లయితే ఎటువంటి చర్మ రోగాలనైనా నయం చేసే గుణం కలిగివుంది వీటిలో. గుండెలోని సిరలు, ధమనుల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను బయటికి పంపించే గుణం సోయాబీన్‌లో వుంది.

రుగ్మతలు వచ్చినప్పుడే సోయాబీన్ ఆహారంలో తినాలి అనుకోకుండా సాధారణంగా బఠానీలు, శనగలు, అలసందలు లాంటివి మన ఆహార పదార్థాల్లో ఎలా నానబెట్టుకుని, వంటల్లో ఉపయోగించుకుని తీసుకుంటామో అలాగే సోయాబీన్ విత్తనాలను కూడా తీసుకున్నట్లయితే చాలా రకాల రుగ్మతలు మన శరీరానికి సోకకుండా నియంత్రించబడుతుంది. వీటిలో మాంసపు కృత్తులు, విటమిన్‌లు అధికంగా కలిగి వున్నాయి.

ఎదిగే పిల్లలకు చాలా మంచి బలవర్ధకమైన ఆహారం సోయా. ఇప్పుడు సోయా గింజల నుండి నూనెను కూడా తీస్తున్నారు. ఈ నూనెలో కూడా ప్రొటీన్స్ ఎక్కువగా వున్నాయి. ముఖ్యంగా వంటకాల్లో కొన్ని సోయా గింజలను కూడా కలిపి వండుకున్నట్లయితే శరీరంలోని ఎన్నో రోగాలు మనకు తెలియకుండానే నయమైపోతాయి. సోయాబీన్ పంట ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల్లో విరివిగా పండిస్తారు. ఇటీవల శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ రెండు జిల్లాల్లోని వ్యక్తులలో క్రొవ్వు శాతం చాలా తక్కువగా వున్నట్లు తెలుసుకున్నారు. దానికి కారణం ఆ ప్రాంతాల వారు సోయా విత్తనాలను తమ ఆహార పదార్థాల్లో విరివిగా ఉపయోగించటమే అని నిరూపితమైంది.

మనలో చాలామంది పోషకాహార లోపం వల్ల ఎక్కువగా నష్టపోతున్న విషయం అందరికీ తెలిసిందే. మనం నష్టపోతున్న పోషకాలన్నింటిని సమకూర్చగలిగే శక్తి ఈ సోయాబీన్ విత్తనాల్లో విరివిగా దాగుంది. సోయాబీన్ విత్తనాలు ముఖ్యంగా రెండు రకాల పీచు పదార్థాలు కలిగి వుంటాయి. వాటిలో ఒక పీచు పదార్థం నీటిలో కరిగే గుణం కలది. దానివల్ల మన రక్తంలో బాగా కలిసిపోయి, అందులోని చెడు పదార్థాలన్నింటిని తీసివేస్తుంది. ఇక రెండోది నీటిలో కరగనిది దానివల్ల మనిషిలోని జీర్ణ వ్యవస్థను సక్రమ పద్ధతిలో పని చేయిస్తుంది. వైద్యులు కూడా మనిషికి విరేచనాలు సక్రమంగా జరగటానికి పీచు పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలి అంటారు. అలాంటి పీచు పదార్థాలన్ని వీటిలో కలిగి వున్నాయి



కాబట్టి విరేచనాలు కూడా క్రమ పద్ధతిలో సులభంగా జరిగేలా చేస్తాయి ఈ సోయా విత్తనాలు. అందువల్ల రెండు పీచు పదార్థాలు కలిగిన వీటిని ఆహారంలో తగినంతగా తీసుకున్నట్లయితే మనిషి చెడు చేసే క్రొవ్వును బయటకు పంపటంతో పాటు, అవసరమైన క్రొవ్వును శరీరంలో ఇమిడుకునేలా చేస్తుంది.

ఇక ఇంగువ విషయానికి వచ్చినట్లయితే దీన్ని అందరూ ఉపయోగించేది కాదు, కేవలం శాఖాహారులు, బ్రాహ్మణులు మాత్రమే వినియోగిస్తారు అనే ఒక అపోహ ఉంది. కానీ దీన్ని శాఖాహారులే కాదు మాంసాహారులు కూడా నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చు. ఈ ఇంగువ అనేది ఒక రకమైన చెట్టు నుంచి వచ్చే జిగురుతో తయారైంది. అద్భుతమైన సువాసన కలిగి వుంటుందిది. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే ఇంగువలో ఎక్కువ భాగం కల్తీదే లభిస్తుంది కాబట్టి కాస్త నమ్మకమైన చోట మంచి ఇంగువను తీసుకుని వంటకాల్లో వినియోగిస్తే మంచిది.

ఇంగువను చిన్న చిన్న (పెసర గింజంత) మాత్రలుగా చేసుకుని ఉబ్బసం వ్యాధి ఉన్నవారు రోజూ ఒక మాత్రను పంటికి తగలకుండా నోట్లో వేసుకుని మ్రింగి నీరు త్రాగటం వల్ల ఉబ్బస వ్యాధి నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఇక్కడ ప్రతిఒక్కరూ గమనించాల్సింది ఏమిటంటే, ఇంగువ నేరుగా పంటికి తగిలితే పళ్ళు వదులు అయ్యే ప్రమాదం వుంది కాబట్టి జాగ్రత్తగా పంటికి తగలకుండా నోట్లో వేసుకోవడం మంచిది. ఈ ఇంగువ మాత్రలు నెలసరి సక్రమంగా రాని





మహిళలు కూడా తీసుకున్నట్లయితే ఋతుక్రమం సరియైన సమయంలో వస్తుంది.

ఇంగువను ఒక చిన్న గుడ్డ ముక్కలో వేసుకుని ముక్కు వద్ద పెట్టుకుని వాసన చూస్తూ వున్నట్లయితే ఒకవైపు కడ్త నొప్పి (పార్శ్వపు నొప్పి) నుండి ఉపశమనం పొందవచ్చు.

పూర్వం ప్రవసం పొందిన స్త్రీలకు నిప్పులపై ఇంగువ, వాముపొట్టు లాంటివి వేసి పొగను పట్టే వారు అలా చేయటం వల్ల గర్భిణీ స్త్రీలకు వచ్చే చాలా రకాల వ్యాధుల నుండి రక్షణ కల్పించబడుతుంది కాబట్టే పూర్వం అలా చేసేవారు.

గోరువెచ్చటి నీటిలో కొద్దిగా ఇంగువ వేసుకుని స్నానం చేసినట్లయితే శరీరంలో స్వేద రంధ్రాలు మూసుకు పోవటం వల్ల ఏర్పడే ఎన్నో రకాల రుగ్మతలనుండి ఉపశమనం పొందవచ్చు.

పక్షవాతం వచ్చిన వారు ఇంగువను విరివిగా తమ ఆహార పదార్థాల్లో వాడినట్లయితే అది ఎన్నో రకాలుగా వారికి మేలును చేకూరుస్తుంది. పక్షవాతం వచ్చినవారు ఇంగువ, శొంఠి, నల్ల ఉప్పు మిశ్రమాన్ని తీసుకున్నట్లయితే ఆ వ్యాధినుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

హిస్టీరియా వ్యాధి వున్న వారికి అటువంటి సమయంలో ఇంగువను వాసన చూపినట్లయితే వారు త్వరగా తేరుకుంటారు.

ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే గుణం కూడా ఇంగువ కలిగి వుండటం వల్ల మధుమేహ వ్యాధి గ్రస్తులు తమ ఆహార పదార్థాల్లో తరచుగా ఇంగువను వినియోగించుకోవటం వల్ల మధుమేహాన్ని నియంత్రణలో వుంచుకోవచ్చు.

**గమనిక :** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయష్కరం.

**ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం. : 94402 86854**

## స్పందన

**బ్రిగేడియర్ గణేశం గారికి,**

నా జీవితంలో మరిచిపోలేని పేరు ఏదైనా ఉందంటే అది 'పల్లెసృజన' అని సగర్వంగా ప్రతిరోజూ మిమ్మల్ని తలుచుకునేలా చేశారు. ఎన్నడూ విజయవాడ ఆటో నగర్, మా గ్రామం మించి చూడని (కనీసం విజయవాడ కూడా పూర్తిగా చూడలేదు) నన్ను మొట్టమొదటి సారి హైదరాబాద్‌కు పిలిపించి, ఎన్ఐఆర్‌డిలో నేను తయారు చేసిన ఇన్నోవేషన్‌కు సన్మానంతో పాటు, రూ. 50 వేల రూపాయల నగదు బహుమానం కూడా వచ్చేలా చేసిన మిమ్మల్ని జీవితంలో ఎలా మర్చిపోగలను. నేనేదో నా వ్యాపారంలో భాగంలో ఒక కొత్త పని చేశానని, ఈవిధంగా నా ఆదాయానికి కొంత తోడ్పాటు లభిస్తుందని అనుకుంటుండే వాడిని. కానీ, నేను తయారు చేసిన పరికరం కొంతమంది కూలీల ఖర్చును తగ్గించిందని ఇప్పటి వరకు నేను అనుకునే వాన్ని. ఇది ఒక ఇన్నోవేషన్ అని, దీనివల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేశానని, వ్యాపారులకు అదనపు ఆదాయం కల్పించిందని, ఆ పరికరం ద్వారా వచ్చే లోహపు తీగలు నాణ్యతతో కూడుకున్నవన్న విషయాలు నాకు మన 'పల్లెసృజన' పత్రికలో ప్రచురించిన తర్వాతనే తెలిసింది. మీరు నాకు పత్రికలు పంపడంతో వాటిని నా మిత్రులు, సహచరులకు అందించిన తర్వాత వారు చదివి నన్ను ఎంతగానో అభినందించడం చూసి ఆనందం వేసింది. మా గ్రామంలో అయితే పత్రికలో కవర్ పేజీ పైన నా ఫోటోతో సహా యంత్రాన్ని ముద్రించడం, నేను తయారు చేసిన పరికరాన్ని గురించి వ్రాయటం వల్ల నన్ను గ్రామస్తులు అభినందించి నన్ను సన్మానించారు. నేను అందుకున్న మొట్టమొదటి సన్మానమది. ఒక సన్మానం ఇంతటి ఆత్మ తృప్తిని ఇస్తుందని నాకప్పుడే తెలిసింది. ఇదే గొప్ప అనుకుటున్న సమయంలో హైదరాబాద్‌లో సన్మానంతో పాటు డబ్బు కూడా ఇప్పించడం ఇక ఎలా మరువగలను సార్. అందుకే మీకు నేను జన్మాంతరం వరకు కృతజ్ఞుడిని.

బ్రతుకు పోరాటం చేస్తున్న ఒక సాధారణ వ్యక్తిని ఇంతటి స్థాయికి తెచ్చినందుకు మీకు సదా కృతజ్ఞుడిని. హైదరాబాద్‌కు రమ్మన్నపుడు కూడా ఒకటి రెండు రోజులు నా పనికి ఆటంకం కలుగుతుంది, దానివల్ల కొంత నష్టపోవాల్సి వస్తుంది అనుకున్నానే కాని, ఈ కాస్త నష్టానికి ఇంత పెద్ద కూలీ ముట్టజెపుతారని నేను కలలో కూడా ఊహించలేదు. నా పరికరాన్ని గురించిన అందమైన కథనం వ్రాసి ప్రచురించేలా చేసిన శశిమోహన్ గారికి, వీరరాఘవ రెడ్డి గారికి సర్వదా కృతజ్ఞుడిని. నా ఇన్నోవేషన్ జాతీయ స్థాయిలో పేరు పొందటానికి విశేష కృషి సలుపుతున్న మీకు జీవితాంతం రుణపడి వుంటాను.

– **జలీల్,** ఇన్నోవేటర్, ఆటోనగర్, విజయవాడ.


**FORM IV**

***Statement about ownership and other particulars about newspaper (PALLE SRUJANA) to be published in the first issue every year after the last day of February***

| | | | |
|---|---|---|---|
| 1. | Place of publication | : | **102, Vayupuri, Sainikpuri Post,**<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Teelangana |
| 2. | Periodicity of its publication | : | **Bi-Monthly** |
| 3. | Printer's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | Indian |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post,<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 4. | Publisher's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post,<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 5. | Editor's Name | : | **J. Seshi Mohan** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 2-1-513/2, Nallakunta, Hyderabad - 500 044. |
| 6. | Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | | |

I, **P. GANESHAM**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date28-02-2017

**Signature of Publisher**

అమ్మకానికి సిద్ధంగా వున్న 'గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్స్'

## రైతుల కోసం రైతులు తయారు చేసిన ఇన్నోవేషన్లు

# నిమటోడ్స్ నివారణకు వనమూలికలతో పురుగు మందు

'పల్లెసృజన' ఇన్నోవేటర్ "గల్లా చంద్రశేఖర్" తయారు చేసిన "నిమటోడ్స్" పురుగు మందు అద్భుతంగా పని చేస్తుందనటానికి మరో ఉదాహరణ పాఠకుల కోసం అందిస్తున్నాము.

కర్నూలు జిల్లా కల్లూరు మండలం లోని 'బొల్లవరం' అనే గ్రామానికి "జాంపండ్ల బొల్లారం' అనే పేరుండేది. ఆ గ్రామం నుండి ఒకప్పుడు రోజుకు రెండు బస్సులు/ లారీలు కేవలం జాంపండ్లను సమీపంలోని కర్నూలు లేదా ఇతర మార్కెట్లకు సరఫరా చేసేటంతటి చరిత్ర ఆ గ్రామానిది. ఆ గ్రామానికి తూర్పు వైపున తుంగభద్రానదికి ఉపనదియైన 'హంద్రీనది' ప్రవహిస్తూ వుంటుంది. ఈ హంద్రీనది ఒడ్డు పొడవునా జామచెట్లతో ఆ గ్రామం శోభాయమానంగా ఉండేది. అటువంటి గ్రామానికి ఎవరో చేతబడి చేసినట్లు కొన్ని వందల సంవత్సరాల వయస్సున్న చెట్లతో సహా గ్రామంలోని జామ చెట్లన్నీ కేవలం రెండు మూడు సంవత్సరాల్లో సమూలంగా చనిపోయాయి.

ఆ తర్వాత ఇక మన ఊరిలో జామచెట్లు బ్రతకవు అని ఆ పొలాన్నంతా కూరగాయలు, ఇతర పంటలు వేసుకుంటూ జీవనం సాగించారు ఆ గ్రామ రైతులు. దాదాపు పదేళ్ళ తర్వాత ఒకప్పుడు ఇంతటి ఆర్థిక పుష్టిని కలిగించిన జామచెట్లను మళ్ళీ పెంచుదామని కొందరు యువ రైతులు పూనుకున్నా అవి కూడా కొన్ని చనిపోతూ వచ్చాయి. గ్రామంలోని 'సుగాలి మస్తాన్' అనే యువ రైతు మూడు నెలల క్రితం జామచెట్లు నాటాడు. వాటిలో పదిహేను దాకా చనిపోయాయి అని తన గ్రామవాసి అయిన 'పల్లెసృజన' పల్లె వీరరాఘవ రెడ్డితో చెప్పాడు. రాఘవరెడ్డి వెంటనే తనవద్ద సిద్ధంగా వున్న చంద్రశేఖర్ నిమటోడ్స్ నివారణ మందు ఇచ్చి 'వెంటనే దీన్ని నీ చెట్లన్నిటికీ చల్లెయ్యి' మని సలహా ఇచ్చాడు. సుగాలి మస్తాన్ తన జామచెట్లన్నిటికీ ఈ మందును ఇసకలో కలుపి చల్లి, నీరందించాడు.

జామచెట్లకు మందు చల్లిన వారం రోజుల తర్వాత ఆ రైతే ఆశ్చర్యపోయేట్లుగా పూర్తిగా చనిపోయినవి అనుకుని, కేవలం కర్రలు (మోడులు) మాత్రమే మిగిలి వున్న చెట్లన్నీ మళ్ళీ ఇగుర్లు వేయటంతో తన ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బై వెంటనే రాఘవరెడ్డికి ఫోన్ చేసి "రెడ్డీ చనిపోయాయి అనుకున్న నా జామచెట్లన్నీ లాకలు వేయటమే కాదు, తోట కూడా మంచి రంగులో నిగనిగలాడుతుంది" అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు. మూడు నెలల తర్వాత కూడా సుగాలి మస్తాన్ తోట పచ్చగా పెరుగుతూ వుంది.

'రాష్ట్రపతి పురస్కార గ్రహీత' చంద్రశేఖర్ గారి 'నిమటోడ్స్ నివారణ' మందును ఉపయోగించుకుని రైతులు బత్తాయి, జామ, మిరప, వేరుశనగ, కూరగాయలు, పూలు, మొక్కజొన్న వగైరా పంటలను కాపాడుకుంటారని ఆశిస్తోంది 'పల్లెసృజన'.

రైతు పేరు : **మస్తాన్ నాయుడు, బొల్లవరం గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.**

ఫోన్ నెం. : **9963368834/ 6300223241**







**కావాల్సిన వారు సంప్రదించండి :**

**పల్లెసృజన,** ప్లాట్ నెం. 77, రోడ్ నెం. 2, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ – 500 094.

**ఫోన్ : 8125799904, 9652801700**

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| రెండు సంవత్సరాలకి | 400/- | 1,600/- |
| ఐదు సంవత్సరాలకి | 1,000/- | 4,000/- |

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-27111959, సెల్ : 8125799904, 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.

మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023

Narendra Grafix, Hyd. Ph.: 81257 99904